జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
WARANGAL EDITION
వరంగల్ బుధవారం 24 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 141 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35559


శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# జీపీ భవనాలు పూర్తయ్యేదెన్నడు?





మూడేళ్లుగా సాగుతున్న పనులు

**బీఆర్ఎస్ హయాంలో 224 భవనాలకు రూ.44.8 కోట్ల నిధులు..**

**65 జీపీల్లో ఇంకా ప్రారంభం కాని నిర్మాణ పనులు**

**సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతున్న సెక్రటరీలు, సర్పంచ్‌లు, ప్రజలు**

మహబూబాబాద్

గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. సకాలంలో పూర్తికాక, గ్రామ పాలన సరిగా జరగక ప్రజలు, పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో 482 జీపీలుండగా, వాటిలో 258 గ్రామాల్లో మాత్రమే పక్కా పంచాయతీ భవనాలు ఉన్నాయి. మిగతా పంచాయతీలు అద్దె ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో కొనసాగుతున్నాయి. పల్లె పాలనకు కేంద్ర బిందువైన గ్రామ సచివాలయాలకు సొంత భవనాలుండాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మానుకోట జిల్లాలోని 18 మండలాలకు చెందిన 224 గ్రామాల్లో పక్కా పంచాయతీ భవనాలు నిర్మించాలని నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. 20 లక్షల చొప్పున రూ. 44.8 కోట్ల నిధులు మంజూరు చేసింది. వాటిలో 124 ఐటీడీఏ, 84 పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పనులు చేపట్టేలా ఆదేశాలు జారీ చేసింది. అందులో 32 భవనాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా, 127 వివిధ దశల్లో ఉన్నాయి. మరో 65 పంచాయతీ భవనాలకు స్థలం లేక పనులు ఇంకా ప్రారంభం కాక నిధులు నిరుపయోగంగా మారాయి. ప్రారంభించిన పనులు కూడా నెమ్మదిగా సాగుతున్నాయి. అద్దె భవనాలు, సర్కారు పాఠశాలలు, - మిగతా 2లో

# ఎస్ఐఆర్‌పై సందేహాలొద్దు





ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావాలి

జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోల ఇంటింటి సర్వే

అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురణ

# ములుగు జిల్లాలో 99 రోజుల ప్రగతి కార్యాచరణలో విశిష్ట ఫలితాలు

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజలకు చేరువైన ప్రభుత్వ పరిపాలన

వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ములుగు జిల్లా

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి



# రేవూరి జోలికొస్తే ఖబర్దార్..

-ప్రకాశ్ రెడ్డి పై విమర్శలు చేస్తే సహించేది లేదు..

-పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..

-టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితులను ముంచింది బీఆర్ఎస్ నాయకులే

-దమ్ముంటే ఆధారాలతో పైలాన్ వద్దకు చర్చకు రావాలని మండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్ సవాల్



# తహసీల్దార్ కారును ఢీకొట్టిన ట్రాక్టర్

## కారు డ్రైవర్ సమయస్ఫూర్తితో తప్పిన ఘోర ప్రమాదం

## తహసీల్దార్ హేమ, సిబ్బంది సురక్షితం;కారు ధ్వంసం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 23** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమీక్షా సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తున్న కొత్తపల్లి గోరి తహసీల్దార్ కారుకు తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. నిన్న సాయంత్రం సుమారు 3:30 గంటల ప్రాంతంలో కర్కపల్లి గ్రామ శివారులోని సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీ (బ్రిక్స్ ఫ్యాక్టరీ) సమీపంలో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గోరి తహసీల్దార్ హేమ తన సిబ్బందితో కలిసి కలెక్టర్ కార్యాలయ మీటింగ్‌కు కారులో బయలుదేరారు. ఆ సమయంలో కారులో తహసీల్దార్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ రాజయ్య, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వి ఆర్ ఏ) బింగి నర్సింహా స్వామి ప్రయాణిస్తున్నారు. కారును ప్రభుత్వ డ్రైవర్ గౌడుగు సతీష్ కార్ నడుపుతున్నారు.గణపురం మండలం కర్కపల్లి వద్ద గల మహేందర్ అనే వ్యక్తికి చెందిన సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీ ప్రాంతానికి చేరుకోగానే,ఒక్కసారిగా ఒక ట్రాక్టర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా దూసుకువచ్చి తహసీల్దార్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే క్షణాల వ్యవధిలో తహసీల్దార్ కారు డ్రైవర్ గౌడుగు సతీష్ అత్యంత సమయస్ఫూర్తితో, అప్రమత్తంగా వ్యవహరించి వాహనాన్ని పక్కకు నియంత్రించారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్ల కారు లోపల ఉన్న తహసీల్దార్ హేమ, జూనియర్ అసిస్టెంట్ రాజయ్య, వీఆర్ఏ నర్సింహా స్వామి ఎలాంటి గాయాలు కాకుండా ప్రాణాపాయం నుండి తృటిలో బయటపడ్డారు. అయితే, ట్రాక్టర్ బలంగా ఢీకొనడం వల్ల తహసీల్దార్ అధికారిక కారు ఒకవైపు ఉన్న డోర్లు (తలుపులు) పూర్తిగా నలిగిపోయి తీవ్రంగా ధ్వంసమయ్యాయి.ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను జర్పుల శ్రీధర్‌గా గుర్తించారు.ఈ ఘటనపై తాసిల్దార్ హేమ పోలీసులకు సమాచారం అందించి గణపురం ఎస్సై కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ



ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.తహసీల్దార్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ జర్పుల శ్రీధర్‌పై నిర్లక్ష్యంగా వాహనం నడిపినందుకు కేసు నమోదు చేసి,దర్యాప్తు జరుపుతున్నారు. తహసీల్దార్ కారుకు ప్రమాదం జరిగిందన్న విషయం తెలియడంతో తోటి రెవెన్యూ అధికారులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు,అయితే అందరూ క్షేమంగా బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు.

# నర్మెట్ట మండలంలో ఘనంగా విత్తన మేళా నిర్వహణ

## సన్న రకాల వరి సాగును ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝా

**నర్మెట, జూన్ 23 ( ప్రజాజ్యోతి ) :** నర్మెట్ట మండల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి విత్తన మేళా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖ అధికారి, వివిధ మండల స్థాయి అధికారులు, నర్మెట్ట గ్రామ సర్పంచ్ గోపగాని శ్రీధర్ గౌడ్, నర్మెట్ట మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, రైతులు,




విత్తన డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వానాకాలంలో సన్న రకాల వరి సాగును విస్తృతంగా చేపట్టాలని సూచించారు. సన్న రకాల బియ్యానికి మార్కెట్‌లో అధిక డిమాండ్, మంచి ధర లభిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి, లైసెన్స్ కలిగిన విత్తన విక్రయదారుల వద్ద నుంచే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ శాస్త్రీయ సిఫార్సులను పాటిస్తూ విత్తన శుద్ధి, సమతుల్య ఎరువుల వినియోగం, నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడులతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మరియు ఇతర అధికారులు విత్తన, ఎరువుల కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. అధికారులు రైతులకు వివిధ పంటల సాగు విధానాలు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పంటల సంరక్షణ, ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, రైతులు, విత్తన డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్మెట్ట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్‌ను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతుల అవసరాలకు అనుగుణంగా మార్కెటింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# అక్రమ మట్టి రవాణా పై 'సంగెం' ఎస్ఐ వంశీకృష్ణ సీరియస్..!

**-అక్రమ తవ్వకాల పై సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి**
**-చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెడతామని వెల్లడి**

**సంగెం,జూన్23(ప్రజాజ్యోతి):** సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా జరుగుతున్న గ్రావెల్, రేగడి మట్టి తవ్వకాలపై స్థానిక ఎస్ఐ కే.వంశీకృష్ణ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఏస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ..మండల పరిధిలోని చెరువులు,చెరువు కట్టలు,వాగులు, కాలువలు మరియు ప్రభుత్వ భూముల నుండి కొంతమంది వ్యక్తులు జేసీబీలు,ట్రాక్టర్లు,టిప్పర్ల ద్వారా అక్రమంగా గ్రావెల్, రేగడి మట్టిని తవ్వి తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.వ్యవసాయ పనులు ప్రారంభమై పంటల సాగు జరుగుతున్న ఈ



సమయంలో,ఎలాంటి అనుమతులు లేకుండా భారీగా తవ్వకాలు జరపడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.దీనివల్ల ప్రభుత్వ ఆస్తులు,జల వనరులు దెబ్బతినడమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.

**తవ్వకాలు వెంటనే నిలిపివేయాలి:**

అక్రమంగా గ్రావెల్, రేగడి మట్టి తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాలు చేస్తున్న వారందరూ వెంటనే ఆ పనులను నిలిపివేయాలని,హెచ్చరికలను ఖాతరు చేయకుండా అక్రమ రవాణాకు పాల్పడితే,తవ్వకాలకు ఉపయోగించే జేసీబీలు,ట్రాక్టర్లు,టిప్పర్లను స్వాధీనం (సీజ్) చేసుకుంటామని హెచ్చరించారు.చట్టప్రకారం సంబంధిత వ్యక్తులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే సంగెం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి సహకరించాలని కోరారు.ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి, పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వాములు కావాలని ఎస్ఐ కే. వంశీ కృష్ణ విజ్ఞప్తి చేశారు

# జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ డెవలప్మెంట్ చైర్మన్ గా ఎంపికైన

**చిలువేరు శ్రీనివాస్ కు ఘన సన్మానం**
**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతి** రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇటీవల నూతనంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏస్సీ సేల్ డెవలప్మెంట్ చైర్మన్ గా ఎన్నికైన చిలువేరు శ్రీనివాస్ మొదటిసారి రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వారిని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్



ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈకార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ గారే సహంద్ర -బిక్షపతి మండల వైస్ ప్రెసిడెంట్ భూక్య సమ్మయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య,జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చిన్నపాక ఎల్లయ్య,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ఇల్లందుల భగవాన్, మాజీ ఎంపీపీ కంజర్ల ఎల్లయ్య, మండల ముఖ్య నాయకుడు గబ్బెట చిన్న బాబు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జనగామలో ఆకస్మిక నార్కోటిక్స్ తనిఖీలు చేపట్టిన పోలీసులు



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జనగామ ఎస్ఐలు భరత్, రతీష్, చెన్నకేశవులు, నర్సయ్య, పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం కానిస్టేబుళ్ళు శ్రీను, రమేష్ లతో కలిసి ఆకస్మిక నార్కోటిక్స్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ బస్ స్టాండ్‌తో పాటు పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాలు, అనుమానిత వ్యక్తులను డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఇటువంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా చిలివేరు మహేందర్ ఏకగ్రీవ ఎన్నిక**
**- ఉపాధ్యక్షులుగా మూడవత్ రాజు, ఎర్ర మహేష్,**

**రిగొప్పుల, జూన్ 23 ప్రజాజ్యోతి :** గ్రామ పంచాయతీల బలోపేతం, ఉపసర్పంచ్‌ల హక్కుల సాధన కోసం తరిగొప్పుల మండల ఉపసర్పంచ్‌లు ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మండల అధ్యక్షుడిగా చిలివేరు మహేందర్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా మూడవత్ రాజు, ఎర్ర మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల సురేష్, కార్యదర్శిగా భూఖ్య రవి, కోశాధికారిగా నీల సంపత్, సలహాదారుడిగా బి. రెడ్డి పాపిరెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పెనుమల్ల రవి, సుంకరి కరుణాకర్, భుక్య మాన్సింగ్, బెజ్జం భవాని తదితరులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చిలివేరు మహేందర్ మాట్లాడుతూ మండలంలోని ఉపసర్పంచ్‌లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.
జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం ఫోరం పోరాటం చేస్తోందన్నారు. "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండలంలోని ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులను శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

**- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి**
**- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విద్యార్థుల సమగ్రఅభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహ దేవరావు సందర్శించి పాఠశాల నిర్వహణ,విద్యా బోధన విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు పాఠశాలలోని కెమిస్ట్రీ, బయాలజీ,ఇంగ్లీష్ ల్యాబ్‌లను పరిశీలించిన విద్యార్థులు ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంపొందించుకునేలా ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.లైబ్రరీని సందర్శించి,విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని,విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జి అరుణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సర్-2026 జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందే..

**హైద్రాబాద్ :** సర్-2026 (ప్రత్యేక సమగ్రసవరణ(సర్)జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఏళ్లుగా ఓటేస్తున్నామంటే అలా కుదరదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా ఇలా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి(డీఈవో), జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి హైదరబాద్ మహానగరంలో ఓటరు పత్రాల పంపిణీ మొదలవుతుందని, జులై 24న ముగుస్తుందని తెలిపారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలు నింపినవారి వివరాలతో మాత్రమే ముసాయిదా ఓటరు జాబితా తయారవుతుంది. ముసాయిదాలోని ఓట్లపై నెల రోజుల పాటు ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్న ఆయన ఆయా ఓటర్లకు నోటీసులు ఇస్తామని చెప్పారు. ఓటరు తగు పత్రాలను అందజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

**గుర్తింపు కార్డుల అవసరం లేదు**

అక్టోబరు 1, 2026న తుది ఓటరుజాబితా ముద్రిస్తామని, ముసాయిదా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటికి వచ్చిన సమయానికి తాళం వేసి ఉంటే తలుపు, కిటికీల నుంచి పత్రాలను లోపలికి వేస్తారని పేర్కొన్నారు. వాటిలో వివరాలు నింపి సిద్ధంగా ఉంచుకోవాలన్న ఆయన మరో రోజు బీఎల్వో వచ్చి పత్రాలను తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలతో ఎలాంటి గుర్తింపు కార్డులను ఇవ్వాల్సిన అవసరం లేదు.

# జీపీ భవనాలు పూర్తయ్యేదెన్నడు?

-మొదటిపేజీ తరువాయి

అంగన్‌వాడీ సెంటర్లలోని ఇరుకు గదుల్లో పంచాయతీ కార్యాలయాలు కొనసాగడం వల్ల సౌకర్యాలు లేక సర్పంచ్‌లు, సెక్రటరీలు, పల్లెపాలన అస్తవ్యస్తంగా మారి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పక్కా భవనాలు లేక పాలక వర్గాలు, అధికారులతో సమావేశాలు, గ్రామ సభలు నిర్వహించేందుకు ఇబ్బందిగా మారుతున్నది. పంచాయతీకి సంబంధించి వీధి లైట్లు, బ్లీచింగ్ పౌడర్, ఇతర సామగ్రితోపాటు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ వంటి వాటిని ప్రైవేటు వ్యక్తుల వద్ద భద్రపరచాల్సి వస్తున్నది. కొన్ని అద్దె భవనాలు సరిగ్గా లేక వానకాలంలో కురుస్తుండడంతో రికార్డులు, విలువైన వస్తువులు తడిసి పాడైపోతున్నాయి. భవనాలు లేనిచోట కార్యదర్శులు సైతం పని చేయడానికి ఆయిష్టత చూపుతున్నారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇరుకు గదుల్లో కనీసం కూర్చోలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధింత అధికారులు స్పందించి నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**కుంటుపడుతున్న ప్రగతి**

గ్రామ పంచాయతీలకు భవనాలు లేనిచోట్ల పల్లెల ప్రగతి కుంటుపడుతున్నది. ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం గ్రామ సచివాలయం ద్వారానే ప్రజల వద్దకు చేరాల్సి ఉంటుంది. ఈ క్రమంలో పంచాయతీ కార్యాలయాలు లేక పోవడంతో సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరడం లేదు. అద్దె భవనాలను తరచూ మారుస్తుండడంతో పంచాయతీ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా బలిదాన్ దివస్ నిర్వహణ

**– డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఘన నివాళులు**

**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మంగళవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో భారతీయ జనతా పార్టీ నాయకులు బక్కి రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, జాతీయ ఏకత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను వ్యతిరేకిస్తూ "ఒక దేశంలో రెండు విధానాలు, రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండకూడదు" అనే సిద్ధాంతంతో ఆయన చేసిన ఉద్యమం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. దేశ సమైక్యత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నత నాయకుడిగా ఆయనను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుత యువత దేశభక్తి, సేవా భావం, జాతీయత వంటి విలువలను డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవిత చరిత్ర నుంచి నేర్చుకోవాలని సూచించారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు శ్రీరామోజు మోహనాచారి, దూడ పరమేష్, చాపల నాగరాజు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

**– బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహోన్నత జాతీయవాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ ప్రసాద్



ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత, జాతీయ ఏకత్వం మరియు భారతీయ విలువల పరిరక్షణ కోసం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని అన్నారు. జాతీయత, దేశభక్తి, సేవాభావం వంటి విలువలను యువత అలవర్చుకోవాలని, డాక్టర్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భారతదేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేతగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన చూపిన మార్గం దేశ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తాబేటి వెంకట్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిషన్, హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు యాదగిరి రావు, ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల భాస్కర్, కక్కిరాలపల్లి ఉపసర్పంచ్ శివకుమార్, బీజేపీ నాయకులు శ్రీను, దేవేందర్, రాజ్‌కుమార్, వేణు, అరుణ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ముదిరాజ్ చరిత్ర పరిశోధకుడు సోనబోయిన సతీష్‌కు జాతీయ సత్కారం



**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** అఖిల భారతీయ కోలీ సమాజ్ (రిజిస్టర్డ్) ఆధ్వర్యంలో తాల్కటోరా ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 12వ జాతీయ మహాసభలో వరంగల్ కు చెందిన తెలుగు విశ్వవిద్యాలయం ముదిరాజ్ చరిత్ర పరిశోధకుడు సోనబోయిన సతీష్ ముదిరాజ్‌కు ఘన సత్కారం లభించింది. జాతీయ అధ్యక్షుడు వీరేంద్ర కశ్యప్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి భారీగా ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా భారత మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హిమాచల్ ప్రదేశ్ మంత్రి డా. ధనీరామ్ శాండిల్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రొట్టం భూపతిరావు తదితరులు పాల్గొన్నారు. ముదిరాజ్/కోలీ చరిత్రపై విశేష పరిశోధనలు చేస్తున్న సోనబోయిన సతీష్‌ను జాతీయ అధ్యక్షుడు వీరేంద్ర కశ్యప్ వీరాంగన ఝల్కారి బాయి మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా కోలీ–ముదిరాజ్ సమాజం సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అభివృద్ధిపై చర్చలు జరిగాయి. తెలంగాణలో ముదిరాజులను బీసీ డి నుంచి బిసి ఏ కేటగిరీకి మార్చాలని జాతీయ స్థాయిలో కీలక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో లాయన్ కె. హనుమంతరావు, మురళీమోహన్ ముదిరాజ్, నరేష్ మహూర్, ప్రభాకర్, లాయన్ నీరటి వంశీ, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు,రాష్ట్ర నాయకులు పులి అనిల్ కుమార్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ ,మండల పార్టీ అధ్యక్షుడు కిరణ్ , స్థానిక సర్పంచ్ చందర్ పాల్గొన్నారు.
కృతజ్ఞతలు తెలిపారు.

# వర్ధన్నపేటలో విత్తన మేళా ప్రారంభం.

**విత్తన మేళాలు నిర్వహించడం అభినందనీయం. ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య.**

**వర్ధన్నపేట, జూన్ 23,ప్రజా జ్యోతి.** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన మేళా (సీడ్ మేళా) కార్యక్రమాన్ని మంగళవారం వర్ధన్నపేట రైతు వేదిక వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,



కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా రైతు వేదికల ద్వారా విత్తన మేళాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విత్తన మేళా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు రకాల వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచిస్తూ, ఆ వంగడాలకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.500 బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ డైరెక్టర్ భీమా నాయక్, వర్ధన్నపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు గజ్జెల నరసింగం, వర్ధన్నపేట వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, విత్తన డీలర్లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాహాదేవ్ పూర్ లో ఎస్సై సాంబమూర్తి వాహన తనిఖీలు చేపడుతున్న క్రమంలో నమ్మదగిన సమాచారంతో మహదేవపూర్ నందు ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న కుదురుపల్లి గ్రామానికి చెందిన గోగుల ప్రసాద్ ట్రాక్టర్ ఆపి తనిఖీ చేయగా ఎలాంటి డాక్యుమెంట్ లు చూపించకపోవడంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

# సూర్య తండలో దుర్గమ్మ తల్లి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన లో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండ గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ తల్లి మరియు నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో మంగళవారం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మరియు బొడ్రాయి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో



ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పే ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కి ఇతర ప్రజాప్రతినిధులకు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్య తండా ప్రజా ప్రతినిధి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మీసాల ప్రకాష్



**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత మీసాల ప్రకాష్ నియామకమయ్యారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సేవా కార్యక్రమాల్లో ఆయన సుదీర్ఘకాలంగా కీలక పాత్ర పోషిస్తున్నారు. మంత్రి కొండా సురేఖ, కొండా మురళిలకు అత్యంత ఆప్తుడిగా ఉన్న ప్రకాష్‌కు ఈ పదవి దక్కడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు అవసరమైన స్టడీ మెటీరియల్, అత్యాధునిక డిజిటల్ వసతులను కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని లైబ్రరీలను ఆధునీకరించి, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కొండా సురేఖకు మీసాల ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మరింత పురోగతి సాధిస్తుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యపై ఉప కులాలు దృష్టి సారించాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (ప్రజా జ్యోతి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మడిపల్లి శ్యామ్ మాదిగ హాజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో త్యాగాలు చేసి పోరాటాలు చేసి అమరులైన మాదిగ మాదిగ ఉప కులాల బిడ్డలు మనకు అందించిన ఫలితాలే ఈరోజు ఎస్సీ వర్గీకరణ రూపంలో ఉప కులాలకు అందుబాటులోకి వచ్చాయని అందులో భాగంగా మందకృష్ణ మాదిగ గోటు విలేజ్ కార్యక్రమం ద్వారా మాదిగలకు విద్యారంగంలో ముందు



వరుసలో ఉంచాలని పిలుపుమేరకు ఈరోజు మహాదేవపూర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న ఎస్సీ ఉపకులాలు వర్గీకరణ ఫలితాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ, మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరపు నరేష్, టౌన్ అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం, సీనియర్ నాయకులు నల్ల బుగ్గ ధర్మయ్య,చింతకుంట్ల రాందాస్, చింతకుంట్ల రాము, లింగాల సుశాంత్, చింతకుంట్ల సాయి, లింగాల సుదర్శన్,చింతకుంట్ల సతీష్,కొలుగూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.**

# మీజిల్స్, రూబెల్లా, అనుమానిత కేసులను వెంటనే నివేదించాలి:

**డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.డి. రామ్‌కుమార్..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 23 (ప్రజాజ్యోతి) మీజిల్స్, రూబెల్లా పోలియో వ్యాధుల నియంత్రణలో భాగంగా పిల్లల్లో జ్వరంతో పాటు దద్దుర్లు కనిపించినా, శరీరంలోని ఏ భాగమైనా పాక్షికంగా బలహీనపడినట్లు గుర్తించినా వెంటనే సంబంధిత వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రామ్‌కుమార్ సూచించారు. మంగళవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో మీజిల్స్–రూబెల్లా సర్వైలెన్స్ (నిఘా) కార్యక్రమంపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పిల్లల వైద్య నిపుణులు, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ, పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మీజిల్స్, రూబెల్లా అనుమానిత లక్షణాలతో కూడిన కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. జ్వరం, దద్దుర్లు ఉన్న పిల్లల సమాచారం అందిన వెంటనే నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపిస్తామని, పాజిటివ్‌గా నిర్ధారణ అయితే సంబంధిత ప్రాంతాల్లో తక్షణ నియంత్రణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే 15 సంవత్సరాల లోపు పిల్లల్లో శరీరంలోని ఏ భాగమైనా బలహీనపడినట్లు గుర్తించినా సమాచారం అందించాలని, అటువంటి కేసుల నుంచి కూడా నమూనాలు సేకరించి పరీక్షలకు పంపిస్తామని తెలిపారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన అనంతరం ఏవైనా చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వాటిని కూడా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ వైద్యులు కూడా భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, పిల్లల వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ పి. రమేష్, కోశాధికారి డాక్టర్ అన్వేషిని, డిప్యూటీ సివిల్ సర్జన్లు డాక్టర్ రజిత, డాక్టర్ మురళి, జీఎంహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మానస నరహరి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీనా, డెమో వి. అశోక్ రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**

# ఎ స్బి ఐ ఆశ స్కాలర్ షిప్ కు పెరికేడు విద్యార్థినీ కార్తిక ఎంపిక

**రాయపర్తి, జూన్23 ప్రజా జ్యోతి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికవేడు గ్రామానికి చెందిన విద్యార్థిని కార్తీక ఎస్బిఐ ఆశ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పెరికవేడు జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ బి ఐ ఆశ స్కాలర్ షిప్ కు ప్రతిభ కలిగిన విద్యార్థిని ఎంపిక అయింది అన్నారు. దేశ వ్యాప్తంగా 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా కొన్ని వేల మంది విద్యార్థుల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న సట్ల కార్తీక తండ్రి రాజు ఎంపిక అయింది. తద్వారా ఆ విద్యార్థినికి ఒక సంవత్సరానికి గాను 15 వేలు తన బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు ఎస్ బి ఐ ఆశ స్కాలర్ షిప్ ప్రతినిధులు ఇ–మెయిల్ ద్వారా తెలియజేశారు. విద్యార్థిని కార్తిక కాలర్ షిప్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఎంపిక



కోసం కృషిచేసినప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.**

# ప్రజల విశ్వాసమే నా బలం..

**దబ్బులతో రాజకీయాలు చేయలేదు..**
**ప్రజల మద్దతుతోనే గెలిచా..**
**కేటీఆర్, పోచంపల్లిపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శలు..**



**పరకాల, జూన్ 24,(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ తన ఉనికిని కాపాడుకోవాలంటే గత పాలనలో చేసిన తప్పులను అంగీకరించి ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తీర్పు ఇచ్చినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఇంకా వాస్తవాలు అర్థం కాలేదని విమర్శించారు. బీఎల్ఏ శిక్షణ కార్యక్రమాల కంటే కాంగ్రెస్ పార్టీ, నాయకులను విమర్శించడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల విమర్శలు, ఆరోపణలు తమ పాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్రను గుర్తు చేస్తూ, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో బీఆర్ఎస్ నాయకత్వం ఎక్కడ ఉందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఆ పాలనలో కొందరు నాయకులే లబ్ధి పొందారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అప్పుల భారం మోస్తూనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు.
ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్ రైడ్ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలకు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎంపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను వ్యక్తిగత నిధులతో నిర్మించినట్లుగా ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని, ప్రస్తుతం తాము మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల మద్దతుతోనే తాను రాజకీయాల్లో విజయం సాధించానని, డబ్బులతో రాజకీయాలు చేయలేదన్నారు. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. పరకాల నియోజకవర్గంలో రౌడీయిజానికి తావు లేదని, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా పాలన కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే వాటి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలు వాస్తవాలను గుర్తిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు విశ్వసనీయత కోల్పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవూరి జోలికొస్తే ఖబర్దార్..

**-ప్రకాశ్ రెడ్డి పై విమర్శలు చేస్తే సహించేది లేదు..**
**-పొచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..**
**-టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితులను ముంచింది బీఆర్ఎస్ నాయకులే**
**-దమ్ముంటే ఆధారాలతో పైలాన్ వద్దకు చర్చకు రావాలని మండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్ సవాల్**



**సంగెం,జూన్23(ప్రజాజ్యోతి):** పరకాల శాసనసభ్యులు, సీనియర్ నాయకులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పై బీఆర్ఎస్ ఏమెల్సీ పొచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలకు నిరసనగా సంగెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇండ్ల రవికుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పొచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఇండ్ల రవికుమార్ బీఆర్ఎస్ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ ఇండ్ల రవికుమార్ మాట్లాడుతూ..పరకాల నియోజకవర్గంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పొచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే కానీ,బూతులు, అసభ్య పదజాలంతో వ్యక్తిగత దూషణలకు దిగితే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని హెచ్చరించారు.

**టెక్స్టైల్ పార్క్ రైతులను ముంచింది ఎవరు..?**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెక్స్టైల్ పార్క్ పేరుతో 1300 ఎకరాల భూములు సేకరించి, స్థానిక రైతులకు సరైన పరిహారం ఇవ్వకుండా కన్నీళ్లు పెట్టించింది పొచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కాదా అని నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్ ప్రశ్నించారు. కంపెనీలకు భూములు కేటాయించే సాకుతో వేల కోట్లు పార్టీ ఫండ్‌గా వసూలు చేశారని,బీహార్,యూపీ కార్మికులను తెచ్చి స్థానిక యువతకు అన్యాయం చేస్తుంటే కమిషన్ల కోసం పొచంపల్లి నోరు మూసుకున్నారని ఆరోపించారు.

**భూ నిర్వాసితులకు అండగా రేవూరి ప్రకాశ్ రెడ్డి..**
రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని స్థానిక మహిళలకు,భూ నిర్వాసితుల పిల్లలకు వేల సంఖ్యలో ఉద్యోగాలు ఇప్పిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చోల్లేటి మాదవరెడ్డి తెలిపారు. గతంలో భూములు కోల్పోయిన 800 రైతు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు.. ప్రత్యేక గ్రామపంచాయతీ, పాఠశాల, హాస్పిటల్ ఏర్పాటు చేస్తూ నిజమైన అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తున్నారని వివరించారు.

**పైలాన్ వద్దకు రా..తేల్చుకుందాం..**
పొచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి దమ్ముంటే, బూతులు ఆపి, సరైన ఆధారాలతో రేపు టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్దకు చర్చకు రావాలని జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. ఎవరి హయాంలో రైతులు మోసపోయారో,ఎవరు కంపెనీల దగ్గర కమిషన్లు కొట్టారో ప్రజల ముందే తేల్చుకుందామన్నారు. మచ్చలేని నాయకుడైన రేవూరి ప్రకాశ్ రెడ్డి పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సంగెం మండల కాంగ్రెస్ పక్షాన తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కందగట్ల నరహరి,గుమ్మడి హరిబాబు,మెట్టుపల్లి రమేష్,మడత కేశవులు,జగన్నాధాచారి,గోపతి రవికుమార్,ఉపసర్పంచుల పోరం జిల్లా అధ్యక్షుడు దండ నరేష్,మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు,దుడ్డు రాజు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,మండల సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రభుత్వం ఆమోదించిన 7 రకాల విత్తనాలనే వాడాలి, జి ఎస్ ఆర్,




**శాయంపేట జూన్ 23 ప్రజా జ్యోతి :** రైతులు ప్రభుత్వం ఆమోదించిన ఏడు రకాల నాణ్యమైన విత్తనాలనే వాడాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం శాయంపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో రైతులు బోనస్ అందుకునేలా ప్రభుత్వం సూచించిన 7 రకాల వరి విత్తనాలను సాగు చేయాలని సూచించారు. గడువు ముగిసిన విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అందుకే ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను అందిస్తుందని వీటినే రైతులు వాడాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అక్రమాలకు పాల్పడే డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో రైతు ముంగిట్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈనెల 23 నుండి 30 వరకు ఈ విత్తన మేళ కొనసాగుతుందని అన్నారు. మొక్కజొన్న అధికంగా సాగు అవుతున్న నేపథ్యంలో ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పత్తి, మిరప, కందులు, పెసలు వంటి వాణిజ్య పంటలను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని అన్నారు. వీటితోపాటు నానో యూరియా నానో డి ఏ పి తక్కువ ధరలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని రైతులు వీటి పై అవగాహన పెంచుకొని ప్రతి ఒక్క రైతు వాడాలని సూచించారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు సర్పంచులు వార్డ్ మెంబర్లు అందరూ కలిసి నానో యూరియా నానో డిఎపి వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.
రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని, త్వరలో రైతుబంధు సాయం కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణిచంద్ర, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారులు అన్వేష్, జ్యోత్స్న, సానియా, గ్రామ సర్పంచ్ ఉమా రవిపాల్,మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, రవీందర్, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చల్ల చక్రపాణి, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రాయపర్తి రైతువేదికలో విత్తన మేళా

*మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం*



**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతి** రైతులకు వారి గ్రామాల చెంతనే నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం అదేశాల మేరకు మంగళవారం రాయపర్తి రైతు వేదిక లో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ్ కృష్ణారెడ్డి , రాయపర్తి గ్రామ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి వ్యవసాయ అధికారి వీరభద్రం ఘనంగా ప్రారంభించారు. రైతులకు రకరకాల బ్రాండ్లు, నాణ్యమైన విత్తన రకాలు ఒకే చోట లభించేలా విత్తన డీలర్లు రైతు వేదిక ప్రాంగణంలోనే తమ ప్రత్యేక విక్రయ స్టాళ్లను ఏర్పాటు చెసారు. ఈ సందర్భంగా ఇల్లంద మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం బోనస్ కోసం ప్రకటించిన అన్ని రకాల వరి ధాన్యాలు ఈ స్టాళ్లలో లభిస్తాయి,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఈ స్టాళ్ల నుండి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేసి, ప్రభుత్వం నుండి బోనస్ పొందాలని అన్నారు. మండలం వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ, ఈ స్టాల్స్ 30.06.2026 వరకు అందుబాటులో ఉంటాయని, కంది, పెసర వంటి పప్పుధాన్యాల విత్తనాలు కూడా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది కావ్య, క్రాంతి పాల్గొన్నారు.

## చెరువులను చెరబడుతున్న భూ బకాసురులు,

*ఏ చెరువు చూసిన కుంటలను చూసిన గుంతలే ?*
*ఇది అధికారుల నిర్లక్ష్యమే అంటున్న గ్రామస్తులు,*



**శాయంపేట జూన్ 23 ప్రజాజ్యోతి:** అధికారుల నిర్లక్ష్యం వల్ల చెరువులు కుంటలు పెద్ద పెద్ద గుంతలుగా మారుతున్నాయని మట్టిని తరలిస్తున్న వారిపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భూ బకాసురులతోపాటు అధికారులు కూడా కుమ్మక్కై ఉంటారనే అనుమానాలు ప్రజలలో రేకెత్తుతున్నాయి, సోమవారం శాయంపేట వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ ఫ్లాట్ ఫామ్ కు మైలారం గ్రామ శివారులో ఉన్న కోలుకుంటలోని మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు వందల ట్రాక్టర్ల మట్టిని యార్డు కాంట్రాక్టర్ తరలించారు. కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులతో కుమ్మక్కై మట్టి దందా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు మస్తుగా వినిపిస్తున్నాయి, వందలాది ట్రాక్టర్ల మట్టిని తరలించి సొమ్ము చేసుకున్న అధికారులు వారిని కన్నెత్తి చూడడం లేదు, శాయంపేట వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ లో 13 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఫ్లాట్ ఫామ్ కు ఓ కాంట్రాక్టర్ చెరువు మట్టిని తరలించారు. ఈ చెరువు మట్టిని తరలించడం చట్ట విరుద్ధం. సంబంధిత అధికారులతో అనుమతులు తీసుకోవాలి. ఇరిగేషన్ స్థానిక తహసిల్దార్ పోలీసుల నుండి అనుమతులు పొంది ఉండాలి. అసలు ఆ ఫ్లాట్ ఫామ్ కు చెరువుమట్టిని వాడడం వల్ల ఫ్యూచర్లో ఆ ప్రాంతం కుంగిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడ కాంట్రాక్టర్ ప్రమాణాలు పాటించడం లేదు. వందల మీటర్ల లోతు నుండి చెరువు మట్టిని తీసి ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరవాలని మట్టి తీసిన ఆ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి కాంట్రాక్టర్ పై చర్యలతో పాటుగా ఫ్లాట్ ఫామ్ నిర్మాణం కూడా పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలి. ఎన్ని మీటర్ల లోతు మట్టి తరలించారో లెక్క కట్టి ప్రభుత్వానికి రుసుం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్ శ్రీనివాస్

*రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా విక్రయాలు చేపట్టాలి*
*బుకింగ్ యాప్ ద్వారానే యూరియా తీసుకోవాలి*
*రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియా విక్రయించుకోవాలి*



**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని ఎరువుల దుకాణాలను స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. వాన కాలం సీజన్లోభాగంగా సోమవారం నుంచి మన జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించడం జరిగింది. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు యూరియా పంపిని చేయడం జరుగుతుంది. దీనిపై మండల తాసిల్దార్ మరియు వ్యవసాయ అధికారి మండలంలోని రెండు ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా యూరియా అమ్మకాలని తనిఖీ చేస్తూ రైతులకు సరిగా పంపిణీ చేయాలని మరియు ఎంఆర్పి రేట్లకే రైతులకు అమ్మాలి అని బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా అన్నది అమ్మలని సూచించడం జరిగింది అలాగే వారి యొక్క రికార్డులు కూడా పరిశీలిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా యూరియా అమ్మకాలు చేయాలని డీలర్స్ కు సూచించడం జరిగింది. అదేవిధంగా రైతులందరూ కూడా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే యూరియా తీసుకోవాలి ఒకవేళ బుకింగ్ చేయడం రాని రైతులే ఎవరైనా ఉన్నా కూడా ఎరువులు షాపు దగ్గర వాలంటరీ తోటి చేపించుకోవచ్చు లేదా కూడా బుకింగ్ అన్నది చేపించుకోవచ్చు అని చెప్పడం జరిగింది... రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సజావుగా ఎరువులు విత్తనాలు ఇవ్వాలని డీలర్స్ కు సూచించడం జరిగింది..

## నానో యూరియపై అవగాహన సదస్సు



**మహాముత్తారం,జూన్ 23. ప్రజాజ్యోతి** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బోర్లగూడెం రైతువేదికలో ఖరీఫ్ 2026-27 సీజన్‌కు సంబంధించి "సీడ్ మేళ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులకు వరి సాగుకు అనువైన 7 రకాల సన్న విత్తనాలను పంపిణీ చేసారు. అనంతరం నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.అనుష, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ. శివకృష్ణ, ఆర్.ప్రవళిక, ఆర్. శశివర్ధన్ పాల్గొన్నారు

# ములుగు జిల్లాలో 99 రోజుల ప్రగతి కార్యాచరణలో విశిష్ట ఫలితాలు

- ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో ప్రజలకు చేరువైన ప్రభుత్వ పరిపాలన
- వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ములుగు జిల్లా
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి
- ప్రతి శాఖ కార్యక్రమాలపై ప్రత్యేక డాక్యుమెంటేషన్ రూపొందించాలి
- జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ప్రజాపాలన ప్రత్యేక అధికారి హనుమంత్ కె.జండగే





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి);** 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా విశిష్ట ఫలితాలు సాధించిందని,ఈ ప్రణాళిక ద్వారా ప్రజలకు ప్రభుత్వ పరిపాలన మరింత చేరువైందని,వినూత్న కార్యక్రమాలు,ఉత్తమ విధానాల అమలుతో ములుగు జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండగే తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో గత 99 రోజుల కాలంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,సాధించిన పురోగతి,శాఖల వారీగా విజయాలు,అమలు చేసిన వినూత్న కార్యక్రమాలపై మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండగే,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ప్రజా వాణి,గ్రామసభల ద్వారా అందిన భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించిన వివరాలు తెలిపారు.ఫైల్ క్లియరెన్స్, పారిశుద్ధ్యం,వైద్య ఆరోగ్య సేవలు,సంక్షేమ కార్యక్రమాలు,ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ విశిష్ట ఫలితాలు సాధించిందన్నారు.ప్రజలకు నేరుగా చేరువయ్యే విధంగా ప్రభుత్వ పరిపాలనను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని అభినందించారు.జిల్లాలో గత 99 రోజులలో చేపట్టిన కార్యక్రమాల అమలును శాఖల వారీగా సమీక్షిస్తూ, ఇప్పటికే సాధించిన లక్ష్యాలతో పాటు ఇంకా పూర్తికాని అంశాలను గుర్తించి,వాటి పూర్తి కోసం సంబంధిత అధికారులు సమిష్టిగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖ అమలు చేసిన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరిందని తెలిపారు.సమీక్షలో భాగంగా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల గ్రామసభలు,బాల్య వివాహాల నిరోధానికి చేపట్టిన అవగాహన కార్యక్రమాలు,విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వారోత్సవాలు, విద్యార్థులకు అందించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన శిక్షణ,మహిళా సాధికారతకు ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలు సాధించిన విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యాల కల్పన, ఆయిల్ పామ్ సాగు కోసం అర్హులైన రైతుల గుర్తింపు, కొత్త విద్యాసంవత్సరానికి పాఠశాలల సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి,మహాలక్ష్మి, చేయూత,కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాల అమలు,జిల్లాలో చేపడుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని సైతం సవివరంగా సమీక్షించారు. సాధించిన విజయాలను సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నామని,ఇంకా పెండింగ్‌లో ఉన్న లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు మరింత సమన్వయంతో పని చేయాలని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో "ప్రగతి" అంటే అభివృద్ధి,"ప్రణాళిక" అంటే కార్యాచరణ అని పేర్కొంటూ అభివృద్ధిని సాధించేందుకు ప్రణాళికా బద్ధమైన పని విధానం అవసరమని తెలిపారు.ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని,జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ప్రత్యేక అధికారి సూచించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విశేష ఫలితాలు సాధించిందని ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండగే తెలిపారు.జిల్లాలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకు చేరేవిధంగా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందన్నారు.ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా సేవల అందింపు,సంక్షేమ పథకాల అమలు,మౌలిక వసతుల అభివృద్ధి,మహిళా సాధికారత,విద్యా,వైద్యం, వ్యవసాయం తదితర రంగాలలో జిల్లాలో అమలు చేసిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని పేర్కొన్నారు.ఇప్పటికే సాధించిన విజయాలను సమగ్రంగా నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేస్తున్నా మని,ఇంకా నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ఇదే సమన్వయంతో పని చేయాలని సూచించినట్లు తెలిపారు.ములుగు జిల్లా అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలిచే స్థాయిలో ఉన్నాయని ప్రత్యేక అధికారి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, డిఆర్ఓ రవికుమార్,జిల్లా అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా దేశినేని యాదగిరి రావు

**సంగెం,జూన్23(ప్రజాజ్యోతి):** హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సంగెం మండలం ఆశాలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరి రావు నియామకమయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.యాదగిరి రావు గతంలో మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతూ,పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు.ఆయన సీనియార్టీ,రైతు సమస్యలపై ఉన్న అవగాహనను గుర్తించి పార్టీ ఈ బాధ్యతను అప్పగించింది.ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ..నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు,ఎం.పీ రాఘునందన్ రావు,ఈటెల రాజేందర్,బండి సంజయ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు,బీజేపీ హన్మకొండ వరంగల్ జిల్లాల అధ్యక్షులు కోలన్ సంతోష్ రెడ్డి,గంట రవికుమార్,నాయకులు డాక్టర్ విజయచందర్ రెడ్డి,డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్,చంద్రమౌళి కీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.యాదగిరి రావు నియామకం పట్ల సంగెం మండల ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు ఆశాలపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఆయనకు ఫోన్ ద్వారా,సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసారు.జిల్లాలో రైతాంగ సమస్యల పరిష్కారానికి,కిసాన్ మోర్చా బలోపేతానికి ఆయన మరింత శక్తివంచన లేకుండా కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# సంగెంలో ఘనంగా విత్తన మేళా ప్రారంభం..జూన్ 30 వరకు కొనసాగింపు

-5 రైతు వేదికలలో ప్రత్యేక కౌంటర్లు
-ప్రభుత్వ బోనస్ వర్తించే సన్న రకాల వరి విత్తనాలు సిద్ధం
-సన్న రకాల వరి సాగుతో ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందండి:ఎంఏఓ జగదీశ్వర్ పిలుపు

**సంగెం,జూన్23(ప్రజాజ్యోతి):**మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక విత్తన మేళా మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.23వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ మేళా నిరంతరాయంగా కొనసాగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని ఐదు ముఖ్యమైన రైతు వేదికలలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు.మండల పరిధిలోని సంగెం,కాపుల కనపర్తి,గవిచర్ల,తీగరాజుపల్లి, మొంద్రాయి పరిసరాల్లోని మొత్తం 5 రైతు వేదికల ద్వారా ఈ విత్తనాలు పంపిణీ చేయబడుతున్నాయని తెలిపారు.రైతులు తమకు సమీపంలో ఉన్న రైతు వేదికలను సందర్శించి వీటిని పొందవచ్చునని అన్నారు.



**అందుబాటులో ఉన్న సన్న రకాల వరి విత్తనాలు:**
ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్న, సంగెం మండల వాతావరణానికి మరియు భూములకు అత్యంత అనువైన క్రింది సన్న రకాల వరి విత్తనాలు మేళాలో అందుబాటులో ఉన్నాయి.ఖచీవీ-1638,ఖచీవీ-7715,=చీ=-15048,ఎమీ సోనా,జై శ్రీరామ్,ఔ+హా-44,ధీూ-5204,ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి.జగదీశ్వర్ మాట్లాడుతూ..ప్రభుత్వం సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున,రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి, సాగు చేయడం ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేశారు

# ఎస్ఐఆర్ పై సందేహాలొద్దు

- ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావాలి
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోల ఇంటింటి సర్వే
- అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురణ





**వరంగల్, జూన్ 23(ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాను లోపరహితంగా, సమగ్రంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఎలాంటి సందేహం లేకుండా తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు కావాలని సూచించారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని అన్నారు. జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు నోటీసుల జారీ, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిశీలన, పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వివరించారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 799 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమ నిర్వహణలో బీఎల్వోలతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏలు కూడా సమన్వయంతో పనిచేస్తారని చెప్పారు. ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి పౌరుడి పేరును నమోదు చేయడం, అనర్హుల పేర్లను తొలగించడం, అవసరమైన సవరణలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధ్రువీకరించడం, కొత్తగా అర్హులైన ఓటర్లను గుర్తించడం, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి వివరాలు నమోదు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ఓటర్లను వెరిఫై చేయడం జరుగుతుంది. దీని కోసం ప్రతి ఇంటికి ముందుగా ముద్రించిన ఎన్యుమరేషన్ ఫారాలను రెండు ప్రతులుగా అందజేసి, వాటిని ఎలా పూరించాలో మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు. ఒకే వ్యక్తి తన పేరు ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో నమోదైన ద్వంద్వ ఓటర్లను గుర్తించి, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బిఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించారు. ఇలా సందర్శించే సందర్భాలలో ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భాల్లో అట్టి ఇంటిని మూడు సార్లు సందర్శిస్తారు. ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా పౌర సంబంధాల అధికారి బి. ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# విత్తన మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,

-ముఖ్యఅతిథి కలెక్టర్ సత్యశారద

నర్సంపేట జూన్ 23 (ప్రజా జ్యోతి) నర్సంపేట మండలం లోని గురిజాల గ్రామంలో ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు చేపట్టిన విత్తన మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద తో కలిసి ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలినినో ప్రభావంతో దేశం వ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని, దీంతో రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మెట్ట పంటలు వేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ లో 7 రకాల వరి ధాన్యలను సూచించిందని, ఈ రకాలను మాత్రమే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వరిస్తుందని తెలిపారు.అలాగే వ్యవసాయంలో యూరియా వాడకం తగ్గించాలని, వ్యవసాయ అధికారులు తెలిపిన ప్రకారమే యూరియా వాడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ,ఏడీఏ శ్రీనివాసు,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు,రాష్ట్ర నాయకులు పులి అనిల్ కుమార్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ ,మండల పార్టీ అధ్యక్షుడు కిరణ్ , స్థానిక సర్పంచ్ చందర్ పాల్గొన్నారు.



# కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన "సంగెం వాకర్స్"

-మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం,రూ.3 వేల నగదు అందజేత



**సంగెం,జూన్23(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మహ్మద్ అంకుస్ నిరుపేద కుటుంబానికి సంగెం వాకర్స్ అసోసియేషన్ మానవత్వంతో అండగా నిలిచింది.సంగెం గ్రామానికి చెందిన మహమ్మద్ అంకుస్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.విషయం తెలుసుకున్న సంగెం వాకర్స్ అసోసియేషన్ మంగళవారం రోజున మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయాన్ని అసోసియేషన్ అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ చేతుల మీదుగా 25 కిలోల బియ్యం,రూ.3,000 నగదును మృతుడి భార్య యాకుబీ, కుమారుడు జబ్బర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ..నిరుపేద కుటుంబాలకు తమ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండేటి కుమారస్వామి,సభ్యులు కోడూరి సదయ్య,గుండేటి బాబు,ఎలుగోయ బుచ్చిరెడ్డి,మెట్టుపెల్లి కుమార్,రాజు,ఇప్పకాయల విజయప్రకాశ్,సింగారపు ఏలియ,కంచం మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల ప్రక్షాళనకు ప్రత్యేక సవరణ.. దీూాలు, దీూాలకు శిక్షణ

## ఇంటింటి సర్వేతో అర్హులందరికీ ఓటు హక్కు.. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలి : తహసీల్దార్ భావ్ సింగ్

**ధర్మసాగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** ఓటరు జాబితాలను సంపూర్ణంగా, పారదర్శకంగా రూపొందించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ధర్మసాగర్ తహసీల్దార్ భావ్ సింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే బూత్ లెవల్ అధికారులు (దీూాలు), బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. మంగళవారం ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ భావ్ సింగ్, గిర్దావర్ అశోక్ రెడ్డి, జీపీఓలు, మండలంలోని మొత్తం 45 పోలింగ్ కేంద్రాలకు చెందిన దీూాలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల దీూాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల శిక్షకుడు రాజేందర్ మాట్లాడుతూ, ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం లక్ష్యాలు, ఇంటింటి సర్వే విధానం, ఓటరు జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్ల వివరాల తొలగింపు, అవసరమైన ఫారముల వినియోగంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. భారత జాతీయ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన బీఎల్ఏలు కూడా శిక్షణలో పాల్గొని ఎన్నికల ప్రక్రియలో తమ బాధ్యతలను తెలుసుకున్నారు. శిక్షణలో పాల్గొన్న వారి సందేహాలను అధికారులు నివృత్తి చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు.



ఈ నెల 25వ తేదీ నుంచి ఎన్యూమరేషన్ ఫారముల పంపిణీ ప్రారంభం కానుండగా, దీూాలు ఇంటింటి సర్వే చేపట్టి ప్రతి అర్హుడి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఒక్క అర్హుడి పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా, అనర్హుల పేర్లు కొనసాగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది అని, పారదర్శకమైన ఓటరు జాబితాల తయారీలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ముసుగులో అరాచకాలు సృష్టిస్తుంది

## బిఆర్ఎస్ మండల కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు

**నర్సంపేట జూన్ 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట అమాయక గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చర్యను ఖండిస్తున్నాం.మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శాంతియుత వాతావరణంలో నర్సంపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ముసుగులో అరాచకాలు సృష్టిస్తుందని బిఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు అన్నారు. కాంగ్రెస్ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడి,అక్రమ కేసులతో జైలుపాలైన ఇప్పల్ తండ ఏజెన్సీ గిరిజన సోదరులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ఇప్పల్ తండ గిరిజనుల ఆరాధ్య దైవం శీతల భవాని అమ్మవారి పవిత్ర పండుగ జరుపుకునే స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడితే తమ సాంప్రదాయాలు దెబ్బతింటాయని గ్రామస్తులు,తండా పెద్దలు అభ్యంతరం తెలిపారు. శాంతియుతంగా చర్చించేందుకు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని కలిసేందుకు వెళ్లిన గిరిజనులపై ఆయన అనుచరులైన కాంగ్రెస్ నాయకులు దారుణంగాదాడిచేశారు. గిరిజనుల సంక్షేమం చూడవలసిన ప్రజాప్రతినిధే వారిపై కక్ష కట్టడం దుర్మార్గం.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన అధికారాన్ని, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని,దాడికి గురైన అమాయక గిరిజనులపైనే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపారు.ఇది నీచాతినీచమైన చర్య.దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలేసి,దెబ్బలు తిన్న బాధితులపైనే కేసులు నమోదు చేయడం పోలీసుల పక్షపాతానికి నిదర్శనం.ఎమ్మెల్యే ఒత్తిడితో పోలీసులు గిరిజనులను రోజూ వేధింపులకు గురిచేస్తున్నారు.

తండాలపై రౌడీ రాజకీయం పచ్చని తండాలలో రాజకీయ చిచ్చు పెట్టి,కుటుంబాలను విడగొట్టి,అక్రమ కేసులతో గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. అభివృద్ధి పేరుతో తండాలపై రౌడీ రాజకీయాలు చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి,గిరిజన సంస్కృతికి విరుద్ధం.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చూపిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలు చరిత్రలోనిలిచిపోతాయి.గిరిజనుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పోలీసులను అడ్డుపెట్టుకొని అమాయకులను జైలుకు పంపడం అమానవీయం కాంగ్రెస్ నాయకులతో కొట్టించి, బాధితులపైనే కేసులు పెట్టడం సిగ్గుచేటు.పోలీసులు



నిజమైన నేరస్తులను అరెస్టు చేయకుండా ఎమ్మెల్యే చెప్పినట్టు నడుస్తున్నారు.అభివృద్ధి అంటే ప్రజల మనోభావాలను గౌరవిస్తూ జరగాలి,గిరిజన సంస్కృతిపై దాడిచేసి కాదు.కెసిఆర్ తండాలకు గౌరవం ఇస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం తండాలనుభయపెడుతుంది. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రతి గిరిజన కుటుంబానికి అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి భూక్య వీరన్న మండల కమిటీ ఉప అధ్యక్షుడు అల్లి రవి, నాయకులు,బుర్ర ఆనంద్,ఇప్పల్ తండా ఉపసర్పంచ్ ధారావత్ సురేందర్ మాజీ సర్పంచ్ బానోత్ సుజాత మాజీ వార్డ్ మెంబర్ జాటూత్ రవి ధారావత్ పాండా అశోక్,బుచ్చ,శీను,తదితరులు పాల్గొన్నారు

# గులాబీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిజెపి నేత

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న ఉద్యమకారుడు

## ఉద్యమకారుల ఆత్మగౌరవం కాంగ్రెస్‌తోనే సాధ్యం: వేముల రాజు

నల్లబెల్లి, జూన్ 23(ప్రజజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుడు, బీజేపీ మాజీ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వేముల రాజు మాట్లాడుతూ.. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమ తీవ్రతను గుర్తించి, ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్రం సిద్ధించిన తర్వాత గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల దీనస్థితిని చూసి చలించిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల నాడే ఉద్యమకారులకు అండగా ఉంటామని, వారికి ఆత్మగౌరవ జీవితాన్ని ప్రసాదిస్తామని హామీ ఇచ్చారని కొనియాడారు.

కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణ అభివృద్ధి, ఉద్యమకారుల సంక్షేమం సాధ్యమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ నర్సంపేట నియోజకవర్గంలోని ఉద్యమకారులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరి, హస్తం పార్టీకి బాసటగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, మండల సీనియర్ నాయకులు బత్తినీ మల్లయ్య, మామిండ్ల ఐలయ్య, మాజీ ఎంపీటీసీ వైనల వీరస్వామి, స్థానిక వార్డు సభ్యుడు మాసంపల్లి అఖిల్, గాజు బిక్షపతి, బూస కుమారస్వామి, కోడూరు సిద్ధూ, మాసంపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వితంతువుల గౌరవ పరిరక్షణకు సమాజం ముందుకు రావాలి

**హసన్‌పర్తి, జూన్ 23(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు గ్రామంలో బాలవికాస సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ సమన్వయకర్త అలువాల శోభ మాట్లాడుతూ గతంలో భర్త మరణించిన మహిళలను మూఢాచారాలు, మూఢనమ్మకాల పేరుతో అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసేవారని తెలిపారు. అలాంటి అన్యాయాలను రూపుమాపేందుకు సంఘ సంస్కర్త రాజారామమోహన్‌రాయ్ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. భర్త మరణించినంత మాత్రాన మహిళను సమాజానికి దూరం చేయడం, ఆమె హక్కులను హరించడం ఏ మత గ్రంథంలోనూ లేదని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారని చెప్పారు.బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలమ్మ చొరవతో వివిధ మతాల పండితులను ఆహ్వానించి, మహిళలపై అమలవుతున్న అనవసర ఆచారాలకు మతపరమైన ఆధారం లేదని ప్రజలకు వివరించినట్లు తెలిపారు. అప్పటి నుంచి భర్తను కోల్పోయిన మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తూ బొట్టు, పూలు, గాజులు, చీరలు అందజేసి వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నామని చెప్పారు. ప్రతి మహిళకు బొట్టు, పూలు, గాజులు ఆమె హక్కులని, వాటిని మూఢనమ్మకాల పేరిట దూరం చేయడం తగదని పేర్కొన్నారు. వితంతువులను కూడా సమాజంలో సమాన గౌరవంతో చూడాలని, అన్ని శుభకార్యాలకు ఆహ్వానించాలని పిలుపునిచ్చారు.

అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా బృందాల నాయకులు కన్నం లలిత, రాజారపు పద్మ, నమిండ్ల రాణి, నదునూరి సంపూర్ణలత, సమన్వయకర్తలు బరిగెల రమ, అలువాల శోభ, పుల్ల పద్మతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి,

**శాయంపేట జూన్ 23 ప్రజా జ్యోతి :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై పరమేశ్వర్ అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిరోధక దినోత్సవ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం శాయంపేట ఎం జె పి పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో చిత్రలేఖన పోటీలు నిర్వహించి మత్తు పదార్థాల నిర్మూలనపై తమ ఆలోచనలను వ్యక్తపరిచేలా ప్రోత్సహించారు. మత్తు వ్యతిరేక ప్రతిజ్ఞ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజా నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. మత్తు నిర్మూలన సందేశాన్ని విస్తృతంగా చాటి చెప్పేందుకు మత్తు వ్యతిరేక యోధులుగా విద్యార్థులలో స్వీయ చిత్రాల కార్యక్రమం కూడా నిర్వహించారు. పోటీలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా -తోకల శ్రీనివాస్ రెడ్డి

**నర్సంపేట జూన్ 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుగ్గొండి మండలం చాపలబండ గ్రామానికి చెందిన తోకల శ్రీనివాస్ రెడ్డి నియమిస్తున్నట్టు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తెలిపారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నేను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించిన మన ప్రియతమ నాయకులు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా అవకాశం కల్పించడం సంతోషకరమని అన్నారు వారు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏకతాటిపై నడిపించి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు, నా ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి



# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్**

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జూన్ 23)** ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి నవత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండల పరిధిలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల మొత్తం 3,314 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. నిర్వహణ కోసం 124 మంది టీమ్ సభ్యులు, సేవలు అందించనున్నట్లు మండలంలో మొత్తం 30 పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేసి, మూడు రూట్ల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న అన్ని బూతులలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయబడతాయని, అనంతరం 29, 30 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికి (హౌస్ టు హౌస్) వెళ్లి బూతులకు రాని లేదా మిస్ అయిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేస్తారన్నారు.ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలు మండల ప్రజలు వైద్య శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఎవీ ప్రోగ్రామ్ ఆఫీసర్ చిరంజీవి, సీహెచ్ఓ రాజేంద్ర ప్రసాద్, సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# అన్యాక్రాంతమవుతున్న గ్రీన్ ల్యాండ్ స్థలాలు

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**- మున్సిపల్ కమిషనర్ కు ఎం సిపిఐ (యు )నేతల వినతి**

నర్సంపేట జూన్ 23 (ప్రజా జ్యోతి) నర్సంపేట పట్టణంలో గ్రీన్లాండ్ స్థలాలు రోజురోజుకు అన్యాక్రాంతమవుతున్నాయని ఆ భూములను రక్షించడంలో నర్సంపేట మున్సిపల్ అధికారులు ఘోర వైఫల్యం చెందారని ఎం సి పి ఐ ( యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ,నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు.ఈరోజు గ్రీన్లాండ్ స్థలాలను కాపాడాలని అట్టి స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎం సిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని కాకతీయ కాలేజీ వెనకాల ఉన్న 30 గుంటల గ్రీన్ ల్యాండ్ స్థలం ఆక్రమణకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంకా నర్సంపేట పట్టణంలో అనేక చోట్ల గ్రీన్లాండ్ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని ,నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే దౌర్జన్యంగా నిర్బంధకాండ కొనసాగించి నిరుపేదల పై కేసులు పెట్టిన అధికారులు,బడాబాబులు కబ్జా చేస్తే ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు.గ్రీన్ ల్యాండ్ స్థలాలను ఆక్రమిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు కల్లేపల్లి రాకేష్ ,పుట్టపాక సునీత,గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# ముఖర్జీ కన్న కలలను ఆశయాలను నెరవేర్చిన భారత ప్రధానమంత్రి

## నరేంద్ర మోడీ

**నర్సంపేట జూన్ 23 (ప్రజా జ్యోతి)** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఘన నివాళ్లులు అర్పించిన - రాణా ప్రతాప్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు,మహోన్నత దేశభక్తులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు చట్టాలు,ఇద్దరు ప్రధానులు,రెండు జెండాలు చెల్లవు (ఏక్ దేశ్ మే దో విధాన్,దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేంగే) అనే నినాదంతో దేశ సమగ్రత కోసం ముఖర్జీ పోరాడారని గుర్తుచేశారు.జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంలో సంపూర్ణంగా విలీనం చేయడం కోసమే ఆయన తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి జైలులోనే అనుమానాస్పద స్థితిలో ప్రాణత్యాగం చేశారని, అందుకే ఈ రోజును బిజెపి శ్రేణులు 'బలిదాన్ దివస్' గా పాటిస్తున్నారని తెలిపారు.ముఖర్జీ కన్న కలలను, ఆయన ఆశయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్‌లో 'ఆర్టికల్ 370' ని రద్దు చేయడం ద్వారా నెరవేర్చిందని స్పష్టం చేశారు.కాశ్మీర్ భారతదేశంలో పూర్తి అంతర్భాగంగా మారి అభివృద్ధి పథంలో దూసుకుపోవడమే ముఖర్జీ కి దక్కిన నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర



ఉపాధ్యక్షులు సత్యనారాయణ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిరణ్,నర్సంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక వ్యవహారంపై ఏరువ సతీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

**డిసిల్టేషన్ పేరుతో ఇసుక అక్రమాలపై ఘాటు విమర్శలు**

**బరాజ్ లేకుండా డీసిల్టేషన్ 15 రోజుల్లో అనుమతులు ఎలా..**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో గత కొద్ది రోజులుగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు,బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మధ్య జరుగుతున్న ఇసుక వివాదం పై మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో సమావేశమై వినతి పత్రం అందజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జి ఏరువ సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ములుగు జిల్లాలో జరుగుతున్న ఇసుక తవ్వకాల వ్యవహారంపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ, ఇది కుంభకోణమా కాదా అన్నది ప్రజలే తేల్చాలని విజ్ఞప్తి చేశారు.మీడియా ప్రతినిధులు కూడా ఈ అంశాన్ని పరిశీలించి ప్రజలకు నిజాలను తెలియ జేయాలని కోరారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ..డీసిల్టేషన్ అనే ప్రక్రియను తప్పుగా చూపిస్తూ అక్రమంగా ఇసుక తవ్వకాలుజరుగుతున్నాయి అని ఆరోపించారు. సాధారణంగా డీసిల్టేషన్ అనేది బరాజ్‌లు లేదా చెక్‌డ్యామ్‌ల వద్ద నీటి నిల్వ సామర్థ్యం తగ్గినప్పుడు పేరుకుపోయిన ఇసుకను తొలగించేందుకు మాత్రమే చేపట్టాల్సిన ప్రక్రియ అని అయితే సీతమ్మ సాగర్ బ్యారేజ్ కు దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో మంగపేట ప్రాంతంలో బరాజ్ లేకపోయినా ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం అనుమానాస్పదంగా ఉందని అన్నారు.బరాజ్ లేకుండా డీసిల్టేషన్ పేరుతో ఇసుక తవ్వకాలు చేయడం ఎలా సమంజసం అని ప్రశ్నించారు.ఇక జిల్లాలో ఇప్పటికే ఉన్న 50 నుండి 100 వరకు ప్రైవేట్ ఇసుక క్వారీలను నిలిపివేయడం వెనుక కూడా కుట్ర ఉందని ఆరోపించారు.ఇసుకకు కృత్రిమ కొరత సృష్టించి, కొంతమంది లాభపడేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ క్వారీల్లో పెట్టుబడులు పెట్టిన స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనుమతుల మంజూరులో జరిగిన వేగంపై కూడా సతీష్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు.సాధారణంగా ఇలాంటి అనుమతులకు సంవత్సరాల సమయం పట్టే పరిస్థితి ఉంటుందని,కేవలం 15 రోజుల్లోనే అన్ని అనుమతులు రావడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.మంత్రుల ప్రమేయం లేకుండా ఇంత వేగంగా అనుమతులు రావడం సాధ్యమేనా అని ప్రశ్నించారు.మార్చి 25న చీఫ్ ఇంజనీర్ లేఖతో ప్రారంభమైన ప్రక్రియ, ఏప్రిల్‌లో వివిధ శాఖల నుండి వరుసగా లేఖలు, జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ, జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డీఎల్ఎస్సీ)సమావేశం, గ్రామ సభల ఆమోదం తెలపడం వరకు ఈ ప్రక్రియలు అత్యంతవేగంగా పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు.రెండు సంవత్సరాలుగా డీఎల్ఎస్సీ సమావేశాలు జరగక పోయినా అకస్మాత్తుగా మూడు రోజుల్లోనేసమావేశం జరిపి ఆమోదాలు ఇవ్వడం అనుమానాస్పదమని అన్నారు.పెసా చట్టం ప్రకారం



గ్రామసభల ఆమోదం తప్పనిసరి అయినప్పటికీ, నోటీసు ఇచ్చిన వెంటనే మూడు రోజుల్లోనే గ్రామ సభలు నిర్వహించి నివేదికలు సమర్పించడం కూడా ప్రశ్నార్థకమని విమర్శించారు.ఈ మొత్తం వ్యవహారం సుమారు రూ. 4000 కోట్ల కుంభకోణంగా అభివర్ణించిన సతీష్ రెడ్డి ఈ మొత్తం డబ్బును ములుగు నియోజకవర్గంలోని కుటుంబాలకు పంచితే ప్రతి కుటుంబానికి రూ.4 లక్షలు అందించవచ్చని అన్నారు. ప్రజల సొమ్మును దోచుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ..ప్రభుత్వం దీనిపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.చివరగా తాము వ్యక్తిగత విమర్శలు చేయడం కాదని,ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నామని పేర్కొంటూ ఈ అంశంపై ప్రజలు స్పందించాలని,నిజా నిజాలు బయటపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, ములుగుమండలఅధ్యక్షుడు రమేష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతు భూమికి రక్షణ కరువు..!

**దళిత రైతు పోగుల సమ్మయ్య పై దాడి అమానుషం..!**

**దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి**

**అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత..!**

**జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే రెవెన్యూ,పోలీస్ స్పందించాలి**

**పోగుల సమ్మయ్యకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం..!**

**దళిత సంఘాల నేతలు**

**చుంచు రాజేందర్, అంకేశ్వరపు రామచంద్ర రావు, మాదాసి సురేష్, కలకోటి మహేందర్ ల డిమాండ్..**



**కమలాపూర్ జూన్ 23 ప్రజా జ్యోతి** దళితుల భూమిపై కన్నేసి, అక్రమంగా దౌర్జన్యంగా వందలాదిమంది భూమిపైకి వచ్చి పొలం గేట్లను, మోటార్లను, ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేస్తూ నానా బీభత్సం సృష్టిస్తున్న వారిపై చర్యలు చేపట్టకపోవడం, దళిత నిరుపేద రైతైన పోగుల సమ్మయ్య పై దాడి చేసిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సిపి వరంగల్ వరకు ఫిర్యాదులు చేసిన కనీసం కేసులు కాదు కదా.. ఎంక్వయిరీ కూడా చేయలేని దుర్భర పరిస్థితులలో ఈ అధికారులు ఉన్నారంటూ.. తీవ్రస్థాయిలో అగ్రహం వ్యక్తం చేస్తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన పరిస్థితి హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కమలాపూర్ మండలం వంగపల్లి శివారు సర్వేనెంబర్ 990, 997 లో పోగుల సమ్మయ్య సుమారు 30 సంవత్సరముల క్రితం భూమిని కొనుగోలు చేసి నేటి వరకు సాగు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ మాఫియా అన్నదండలతో గూడూరు గ్రామానికి చెందిన ఓ సామాజిక వర్గానికి చెందిన కులస్తులు వందలాది మంది వెంచర్ లో ఉంటూ పోగుల సమ్మయ్య భూమిపై దౌర్జన్యం చేస్తూ నారును, పొలం గట్లను ధ్వంసం చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరం రామచంద్రరావు, ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి అధ్యక్షులు కలకోటి మహేందర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పూర్తిస్థాయిలో రాజకీయ అండదండలు ఉన్న రియల్ ఎస్టేట్ రియల్ టర్లకు, దౌర్జన్యానికి పాల్పడుతున్న వారికి అండగా ఉంటూ దళిత రైతు భూమిని కాపాడాల్సిన బాధ్యతను మరిచిపోయారని విమర్శించారు. భారత రాజ్యాంగం దళితుల పరిరక్షణకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన నేటి సమాజంలోనూ దళితులపై జరుగుతున్న దాడులను తీవ్ర స్థాయిలో ఖండించారు. పోగుల సమ్మయ్య పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే జైలుకు తరలించాలని డిమాండ్ లో పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసిన కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. పోగుల సమ్మయ్య కుటుంబానికి అండగా ఉండి న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ లో, మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేసి అధికారులపై దాడి చేసిన దుండగులపై న్యాయ పోరాటానికి దిగుతామని ప్రకటించారు. పోగుల సమ్మయ్య న్యాయబద్ధమైన పోరాటానికి ప్రతి ఒక్కరు దళిత బహుజన సంఘాలు ఒకటై అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ నేతలు నదునూరి ప్రసాద్, పుల్ల కొమురయ్య, పుల్ల రామస్వామి, పుల్ల శోభన్ బాబు, పులస్ శ్రీకాంత్, పోగుల సాంబయ్య, గుంపుల అశోక్, శనిగరపు ఉదయ్ లతోపాటు వివిధ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి.. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట, జూన్ 23,ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామానికి చెందిన మైదం సంతోష్ గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు మంగళవారం మృతుడి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్తన్న, ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, లీగల్ సెల్ అడ్వైజర్ నిమ్మని శేఖర్ రావు, సీనియర్ నాయకులు మల్లెపాక సమ్మయ్యతో పాటు ఇతర సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మల్హర్ లో 'సీడ్ మేళా' ప్రారంభం

సన్న వరి విత్తనాల పంపిణీ

**మల్హర్, జూన్ 23 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని తాడిచర్ల, కొయ్యూరు రైతువేదికలలో ఖరీఫ్ (2026-27) సాగుకు సంబంధించి 'సీడ్ మేళా' మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వం గుర్తించిన 7 రకాల నాణ్యమైన సన్న వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. నాణ్యమైన విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువుల వాడకంపై ఏఈఓలు పృథ్వీరాజ్, అనూష రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక పద్ధతులు పాటిస్తూ పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని, అధిక దిగుబడులు సాధించాలని అధికారులు కోరారు. ఈ మేళాలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వెంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రభుత్వానికి ఆకుల రాజేందర్ విజ్ఞప్తి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 23, (ప్రజా జ్యోతి):** భూపాలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రవాణా శాఖ అధికారి వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జిల్లా జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కోరారు. మంగళవారం హనుమకొండలోని వెంకన్న నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో వెంకన్న మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన మరణంతో శాఖ ఒక మంచి అధికారిని కోల్పోయిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పించి, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్యతో పాటు శ్రీనివాస్, సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాద మృతుడికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

**హసన్‌పర్తి, జూన్ 23(ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజి ఎంపిటిసి మార్త రవీందర్ సోదరుడు మార్త చిన్న రవీందర్ సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, మంగళవారం ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు బానోత్ సింగులాల్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, సహకార సంఘం అధ్యక్షుడు మెరుగు రాజేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు జూలూరి రాజు గౌడ్, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు అనిల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంచాలకుడు సముద్రాల మధు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంట పైసలు తక్కువ పడ్డాయి అంటూ ఎమ్మెల్యేకు ఫిర్యాదు,

**శాయంపేట జూన్ 23 ప్రజా జ్యోతి :** శాయంపేట మండలంలోని రైతులకు మొక్కజొన్న డబ్బులు తక్కువ పడ్డాయి అంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి రైతుల బాధను వెల్లబోసుకున్నారు. మంగళవారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన విత్తన మేళ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరుకాగా కొంతమంది రైతుల వారి ఖాతాల్లో మొక్కజొన్న డబ్బులు తక్కువగా జమ అయినాయంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే డి ఎం శ్రీదేవి కి ఫోన్ చేయగా ఆమె పొంతన లేని సమాధానం చెప్పడంతో రైతుల నుండి వివరాలు తెలుసుకొని మీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దంటూ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఒక్కో గ్రామం నుండి 10 నుండి 20 మంది రైతులకు 2000 నుండి 4000 వరకు తక్కువ పైసలు జమ అయినట్టు తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతుల డబ్బులు రైతులకు వచ్చేలా చూడాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# విద్యుత్ తీగ తాకి దుక్కిటెద్దు మృతి..

- రైతుకు తీరని నష్టం

**మరిపెడ,జూన్23(ప్రజా జ్యోతి)** మరిపెడ మండలం వెంకట్యా తండా శివారులో విద్యుఘాతానికి గురై ఓ దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది.బాధిత రైతు బానోత్ హచ్చు తెలిపిన వివరాల ప్రకారం,తనకు చెందిన దుక్కిటెద్దు ఉదయం మేత కోసం తండా శివారుకు వెళ్లింది.ఇటీవల వీచిన ఈదురుగాలుల కారణంగా 11 కేవీ విద్యుత్ లైన్ తీగలు తెగి ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో నేలపై పడిపోయాయి.గడ్డి మేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆ తెగిన విద్యుత్ తీగలను దుక్కిటెద్దు తాకడంతో తీవ్ర విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.75 వేల వరకు ఉంటుందని రైతు హచ్చు తెలిపాడు. వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తనకు ఈ ఘటనతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని,ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాచారం అందుకున్న మండల పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్ కృష్ణ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పశువు మృతదేహానికి పంచనామా నిర్వహించి,సంబంధిత వివరాలను నమోదు చేశారు.గ్రామస్థులు విద్యుత్ శాఖ అధికారులు తెగిపోయిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించి,ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడండి..

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి...

**కురవి,జూన్,23,(ప్రజా జ్యోతి),** అన్యాక్రాంతమవుతున్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కురవి తాహిసిల్దార్ విజయ సిపిఐ బృందం వినతిపత్రం అందించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... మండల కేంద్రంలోని విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది దళారులు స్వాహ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి,సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం అప్పగించాలని కోరారు.దీనికి తాహిసిల్దార్ గారు సానుకూలంగా స్పందించి వెంటనే హద్దురాళ్లను పాటిస్తామని హామీ ఇచ్చారు.హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో ఇండ్ల జాగలు లేని పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటే రాత్రికి రాత్రే దొంగల్లా దారుణంగా గుడిసెలను కూల్చివేసి పేదలను ఇబ్బందులు పాలు చేయడం హేయమైన చర్య అని వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న,పట్టణ కార్యదర్శి తురక రమేష్,దూదికట్ల సారయ్య,కన్నె వెంకన్న,బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబారహిత గ్రామాలే లక్ష్యం

**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** గుడుంబా రహిత గ్రామాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు.పట్టణ శివారులో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రూట్ వాచ్ నిర్వహించారు.అనుమానస్పదంగా వెళ్తున్న ఆటోను ఆపి తనిఖీ చేయగా దానిలో పది లీటర్ల గుడుంబా స్వాధీనమైంది. రవాణా చేస్తున్న వ్యక్తి మండలంలోని అమర్ సింగ్ తండాకు చెందిన హపావత్ సుమన్ గా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. వ్యక్తిని అదుపులోకి తీసుకొని గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ....గుడుంబా తయారీకి వినియోగించే ముడిసరుకు రవాణా, విక్రయాలపై నిఘా ఉంచి నిరంతర దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసులో రెండోసారి పట్టుపడితే బీచ్ కేసు నమోదు, రిమాండ్, జరిమానా విధిస్తామని తెలిపారు. గుడుంబా తయారీ, రవాణా మానుకోకపోతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. నాటు సారా తయారీ వివరాలు తెలిస్తే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై రవళి రెడ్డి, ట్రైనీ ఎస్సై నాగ అమృత, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు శశివర్ధన్, సంపత్, శశికాంత్ లు పాల్గొన్నారు.



# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడండి..

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి...



**కురవి,జూన్,23,(ప్రజా జ్యోతి),** అన్యాక్రాంతమవుతున్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కురవి తాహిసిల్దార్ విజయ సిపిఐ బృందం వినతిపత్రం అందించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... మండల కేంద్రంలోని విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది దళారులు స్వాహ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి,సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం అప్పగించాలని కోరారు.దీనికి తాహిసిల్దార్ గారు సానుకూలంగా స్పందించి వెంటనే హద్దురాళ్లను పాటిస్తామని హామీ ఇచ్చారు.హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో ఇండ్ల జాగలు లేని పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటే రాత్రికి రాత్రే దొంగల్లా దారుణంగా గుడిసెలను కూల్చివేసి పేదలను ఇబ్బందులు పాలు చేయడం హేయమైన చర్య అని వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న,పట్టణ కార్యదర్శి తురక రమేష్,దూదికట్ల సారయ్య,కన్నె వెంకన్న,బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై తెలంగాణ రైతుసంఘం ధర్నా

**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు యాప్ తో సంబంధం లేకుండా యూరియా సరఫరా చేయాలి అని, పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, రైతు సంఘం జిల్లా నాయకులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు తొర్రూరు మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్ ఐ విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ, వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు అందకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు అవకాశం ఉంటుంది అని , కల్తీ,నాసిరకం విత్తనాలు పంపిణీ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంట కాలువలు మరమ్మతులు లేక చివరి భూములకు సాగునీరు ప్రవహించే అవకాశం లేకుండా పోయింది అని పంట కాలువలు మరమ్మతులు చేయాలి అని అన్నారు. రబి సీజన్లో మార్కెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న రైతులకు పెండింగ్ డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కరువు పరిస్థితులు రాబోతున్నట్టు తెలుస్తుందని అందుకోసం ప్రభుత్వం తక్షణ స్పందించి యాక్షన్ ప్లాన్ రూపొందించి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ , మండల అధ్యక్షురాలు అందే మంజుల రైతు సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు వీరయ్య, కోటగిరి సంతోష్, శ్రీరంగం రాధా రామకృష్ణ, భాగ్య ,సమీనా, అమీనా, శ్రీలత ,లక్ష్మి ,స్వర్ణ, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ ఆదాయం పెంపుకు సహకరించాలి

**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది సహకారం అందించాలని తొర్రూరు ఆర్టీసీ డిఎం కె. ప్రసూన లక్ష్మి తెలిపారు.డిఎంగా బాధ్యతలు స్వీకరించిన ప్రసూన లక్ష్మిని మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ....ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్, కండక్టర్ల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రయాణీకులకు మెరుగైన సేవలందించడమే ముందున్న లక్ష్యమన్నారు. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ లాభాలబాట పట్టిందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అలాగే బస్సుల్లో గూగుల్‌పే, ఫోన్‌పే వంటి ఆన్‌లైన్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రయాణికుల సంఖ్య పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ కుమార్, డిపో కార్యదర్శి జిలుకర యాదగిరి, ప్రతినిధులు ఎంకే రావు, యాకన్న, సతీష్, సత్తయ్య, వనజ, రాజేశ్వరి, శ్రీలత, రాధిక, ధనుంజయ్, టి వై రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కల్వల పాఠశాలల ఆకస్మిక తనిఖీ..

విద్యా ప్రమాణాలపై డీఈఓ ప్రత్యేక దృష్టి..

విద్యార్థులతో ఇంగ్లీషులో సంభాషించిన డీఈఓ

మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలనలి





**కేసముద్రం,జూన్ 23(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)ఏ.సత్యనారాయణమూర్తి మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్వలతో పాటు ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు, బోధనా విధానాన్ని స్వయంగా తరగతి గదుల్లో విద్యార్థుల మధ్య కూర్చొని పరిశీలించారు. విద్యార్థులతో ఇంగ్లీషులో సంభాషిస్తూ ప్రశ్నలు అడిగి వారి ప్రతిభ, అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. చిన్నారులకు ప్రాథమిక విద్యను సులభంగా అర్థమయ్యే విధంగా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓ ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించి, పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నాహకంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. తదుపరి డీఈఓతో పాటు కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ డైరెక్టర్ రావుల మురళి, అంబటి మహేందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. ఏకాంబరం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, వి. నాగేందర్, బేతి సత్యనారాయణ, సీఆర్పీ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధుల నివారణకు రైతులు సహకరించాలి

- పశువైద్యాధికారి డా.మనోహర్ కృష్ణ కుమార్

**మరిపెడ,జూన్23(ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో పశువులను అంటువ్యాధుల నుంచి రక్షించేందుకు మరిపెడ మండలంలో ఈ నెల 24 నుంచి జూలై 8 వరకు ప్రత్యేక పశువుల టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ మనోహర్ కృష్ణ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆవులు,ఎద్దులు, గేదెలకు గాలికుంటు వ్యాధి ఎఫ్ఎండీ నిరోధక టీకాలతో పాటు ముద్ద చర్మ వ్యాధి లంపీ స్కిన్ డిసీజ్ నివారణ టీకాలను ఉచితంగా వేయనున్నట్లు వెల్లడించారు.వర్షాకాలంలో పశువులకు వివిధ రకాల అంటువ్యాధులు సోకే అవకాశం అధికంగా ఉంటుందని, వాటి నివారణకు ముందస్తు చర్యగా ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. టీకాలు వేయించడం ద్వారా పశువుల ఆరోగ్యం కాపాడటంతో పాటు పాడి ఉత్పత్తి, రైతుల ఆర్థిక ప్రయోజనాలు కూడా రక్షించబడతాయని తెలిపారు. మండలంలోని రైతులు,పశుపోషకులు, గొర్రెలు, మేకల పెంపకందారులు ఈ సీజన్‌లో అప్రమత్తంగా ఉండి తమ పశుసంపదను వ్యాధుల బారిన పడకుండా సంరక్షించుకోవాలని సూచించారు.టీకాల కార్యక్రమానికి రైతులు పూర్తి సహకారం అందించి, సంబంధిత గ్రామాలకు వచ్చే పశువైద్య బృందాలకు తమ పశు వులను అందుబాటులో ఉంచాలని డాక్టర్ మనోహర్ కృష్ణ కుమార్ కోరారు.



# మన గ్రోమోర్ సెంటర్ తనిఖీ

**నల్లబెల్లి, జూన్ 23(ప్రజజ్యోతి):** మండల కేంద్రంలోని 'మన గ్రోమోర్' సెంటర్‌లో ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులకు అందుతున్న యూరియా పంపిణీ తీరును నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఎరువుల విక్రయాలను ఆయన పరిశీలించారు. యాప్ ద్వారా రైతులు యూరియా బస్తాలను ఎలా బుక్ చేసుకుంటున్నారు? ఒక్కో రైతుకు ఎన్ని బస్తాల చొప్పున కేటాయిస్తున్నారు? అనే వివరాలను అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం షాపు యాజమాన్యం రికార్డులను, స్టాక్‌ను సక్రమంగా నిర్వహిస్తోందా లేదా అని లబ్ధిదారుల ద్వారా ఆరా తీశారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, దుకాణ నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రజిత, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) శివకుమార్, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# యూపీఎస్ చీకటాయపాలెంలో ఘనంగా బాలసభ

**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు మండలం యూపీఎస్ చీకటాయపాలెం పాఠశాలలో మంగళవారం హెడ్మాస్టర్ కొలుపుల శ్రీనివాస్ అధ్యక్షతన బాలసభను నిర్వహించడం జరిగింది. బాలల హక్కులు, బాధ్యతలు, నాయకత్వ లక్షణాల పెంపొందించే లక్ష్యంగా బాలసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నూరు శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే జాయిన్ అయినారని,ప్రవేటు పాఠశాలకు వెళ్లేవారు లేకపోవడం అభినందనీయమని దీనికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందిస్తూ, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. ఉప సర్పంచ్ సరస్వతి , వార్డు సభ్యులు రమేష్, యాకాంబ్రం, శిరీష ప్రత్యేక అతిథులుగా పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. బాలసభలో విద్యార్థులు పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రత, హాజరు, విద్యా ప్రమాణాల పెంపు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు శోభారాణి, రాములు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, రాము గార్లు పాల్గొని బాలసభ యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, లింగమూర్తి, గౌస్, పద్మ, శ్రీను ,నాగయ్య, ఎల్లయ్య రేణుక, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# తొర్రూర్ లో ఘనంగా విత్తనమేళా

**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమాన్ని తొర్రూర్ పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ , పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఏడు రకాల ధృవీకరించిన (సర్టిఫైడ్) విత్తనాలను పంపిణీ చేశారు. నాణ్యమైన విత్తనాల వినియోగంతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని చైర్మన్ ఆకాంక్షించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ , వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డిపోమేనేజర్ ను కలిసిన ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు

**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** తొర్రూర్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె ప్రసూనలక్ష్మిని తొర్రూర్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ,శాలువాతో సన్మానం చేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఉద్యోగులంతా ఎవరి విధులు వాళ్ళ సక్రమంగా చేసుకోని డిపో అభివృద్ధికి సహకరించాలని అంతేకాకుండ ప్రయాణికులను తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చి డిపో ఆదాయాన్ని పెంచలన్నారు..గతంలో లాగానే రీజియన్ లోనే తొర్రూర్ డిపోను మొదటి స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ కుమార్, జె యాదగిరి,ఎంకే రావు, ఎస్ యాకన్న, ఎం. సతీష్, ఆర్ సత్తయ్య, వనజ, రాజేశ్వరి, శ్రీలత, రాధిక, టీ ధనుంజయ, టీవై రెడ్డి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు



# ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా మంగళవారం ఏబీవీపి తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా తొర్రూరు లో ఏబీవీపి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపి తొర్రూరు మండల కన్వీనర్ మనోజ్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్, ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, యూనిఫాంలు, బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, నాణ్యమైన భోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బిప్రైవేట్ పాఠశాలలో బుక్స్,డ్రెస్,షూస్ పేరుతో విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి అని వెంటనే ప్రభుత్వం పూర్తిగా నియంత్రణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో కె. రాజు,ఎం.సాయి,కె.ప్రశాంత్,వి.హర్ష తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులు మొగ్గు చూపాలి..

**రైతులు పంట మార్పిడి చేయాలి - అధిక లాభాలు పొందండి**

**ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులు ముగ్గు చూపాలి..**

**యూరియా వాడకాన్ని తగ్గించండి- నానో యూరియాను వాడండి..**

**రైతులు నూతన పద్ధతులను అవలంబించుకోవాలి..**

**ప్రభుత్వం సూచించిన నాణ్యమైన విత్తనాలను వేసి అధిక లాభాలను పొందాలి ..**

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..**





**కేసముద్రం,జూన్ 23(ప్రజాజ్యోతి):** ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులు మొగ్గు చూపాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. మంగళ వారం నాడు కేసముద్రం మండలం కల్వల రైతు వేదికలో ప్రభుత్వ ఆదేశాలమేరకు వానాకాలం సీజన్ 2026-27 సాగుకు గాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనమేళా కార్యక్రమం నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కల్వల రైతు వేదికలో ఏర్పాటుచేసిన ఏర్పాటుచేసిన ప్రభుత్వం వారు ఇచ్చే రాయితీ విత్తనాలు మరియు విత్తన డీలర్లు ఏర్పాటు చేసిన స్టాళ్ళలో ఏర్పాటుచేసిన వరి, పెసర, జీలుగా విత్తనాలను ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్ 2026-27 లో ఏడు రకాల వరి సన్న విత్తనాలకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున, రైతు సోదరులు వాటిని సాగు చేసి ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని వారు వివరించారు,పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, నానో యూరియా, నానో డిఏపి వాడకాన్ని పెంచి ఖర్చులను తగ్గించుకొని మంచి దిగుబడి పొందాలని, రైతులు అధిక దిగుబడి ఇచ్చే ఆయిల్ ఫామ్ పంటల వైపు కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని రైతులు తమకు కావలసిన విత్తనాలను, ప్రభుత్వం అనుమతి పొందిన అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి రసీదు పొందాలని గ్రామాలలో ఎవరైనా అపరిత వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయించినట్లయితే, వ్యవసాయ శాఖ ,పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ వారికి తెలియజేయాలని గ్రామాలలో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను, తీసుకొని మోసపోవద్దని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు విక్రయించినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంటా సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ అధికారులు నిర్వహిస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొని వారు సూచించే విధంగా పంట సాగు చేసి మంచి పంట దిగుబడును పొందాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారిమహబూబాబాద్ ఎస్ విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులు ఎల్లినో ప్రభావం ఉండడం వలన వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తూ ఉండడం వలన వర్షపాతం తక్కువ నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు అయినా పెసర, మినుములు, కందులు జొన్నలు, కూరగాయ పంటలను సాగు చేసి నష్టాల నుంచి నివారించుకోవాలని వారు సూచించారు వాతావరణానికి అనుగుణంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని వారు కోరారు. జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ సెరికల్చర్ అధికారి జిలుగు మరియన్న మాట్లాడుతూ రైతులు కోతుల బాధ లేని ఆయిల్ ఫామ్ పంటల వైపు మొగ్గుచూపాలని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మరియు జిల్లా రవాణా శాఖ డైరెక్టర్ రావుల మురళి , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తాసిల్దార్ కేసముద్రం గుండు వివేక్ , ఎంపీడీవో జె, క్రాంతి, మండల వ్యవసాయ అధికారి బి .వెంకన్న, ఉద్యానవన శాఖ అధికారులు ,మార్కెట్ కమిటీ మరియు పిఎసిఎస్ డైరెక్టర్లు,ఏఈఓ లావణ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఆగ్రో రైతు సేవా కేంద్ర నిర్వాహకులు, ప్రైవేట్ విత్తన డీలర్లు, మహబూబాబాద్ జిల్లా ఎరువులు విత్తన డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఒలం రమేష్,అభ్యుదయ రైతులు, ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్నటువంటి రైతు గంట దామోదర్ రెడ్డి , కల్వల క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన, డిమాండ్ ఉన్న విత్తనాలనే రైతులు కొనుగోలు చేయాలి: మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్

**పెద్దవంగర రైతు వేదికలో ఘనంగా విత్తన మేళానకిలీ విత్తనాలతో నష్టపోవద్దు**

**నానో యూరియా, నానో డిఏపీలతో భూసార రక్షణ**




**పెద్దవంగర, జూన్ 23 (ప్రజా జ్యోతి):** రైతన్నలు మార్కెట్‌లో మంచి నాణ్యత, పంట డిమాండ్ గల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పెద్దవంగర మండల వ్యవసాయ అధికారి (ఆూా) స్వామి నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 'విత్తన మేళా' కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, ఉపసర్పంచ్ అనపురం వినోద్‌లతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విత్తన డీలర్లు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వ్యవసాయ అధికారి స్వామి నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతుల ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు" కార్యక్రమం అన్నదాతలకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలోనే విత్తనాల పంపిణీ జరుగుతుందని, దీనివల్ల రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా రక్షణ పొందుతారని తెలిపారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలను సాగు చేయడం ద్వారా రైతులకు బోనస్ లభించడమే కాకుండా, పండించిన పంటను అమ్ముకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రైతులు సంప్రదాయ ఎరువుల పెట్టుబడి తగ్గించుకోవాలని సూచిస్తూ, యూరియా వాడకాన్ని తగ్గించి ఆధునిక నానో యూరియా, నానో డిఏపీ (చీఖఅశీ ణూూా) లను ఉపయోగించాలని కోరారు. వీటి వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి రావడమే కాకుండా, భూమి సారవంతంగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంపత్, విత్తన డీలర్ సురేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు మండల పరిధిలోని పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# నాణ్యమైన విత్తనం -- అధిక దిగుబడికి పునాది

**రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. మంగళవారం, జిల్లాలోని నర్మెట్ట మండలంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించి, విత్తన మేళాలో గల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డిఏపి వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో యూరియాను అధిక మోతాదులో వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉండేలా తగిన నిల్వలు ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో సుమారు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల అధిక ధాన్యం కొనుగోలు జరిగిందని పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి నాణ్యమైన విత్తనం అత్యంత కీలకమని, మంచి పంటకు విత్తనమే పునాది అని పేర్కొన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార విక్రయ కేంద్రాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు, ధృవీకరించిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు సేకరించాలని సూచించారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు, ధృవీకరణ పత్రాలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. విత్తన మేళాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల పంట వంగడాలు, వాటి ప్రత్యేకతలు, దిగుబడి సామర్థ్యం, తెగుళ్ల నిరోధకత వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు, అస్థిర వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, వర్షాభావాన్ని తట్టుకునే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు ఆర్థికంగా మరింత స్థిరత్వాన్ని పొందగలరని తెలిపారు. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, ఎరువుల వినియోగం, పురుగు మందుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యత అని, నాణ్యమైన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ప్రతి రైతు శాస్త్రీయ సాగు విధానాలను అనుసరిస్తూ, వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపడితే దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయ వ్యయాలు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన విత్తనం, సరైన సాగు పద్ధతులు, సమయానుకూల వ్యవసాయ సలహాలతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉద్యానవన పంటల సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని, వాటి ప్రయోజనాలపై గ్రామస్థాయి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే మహిళా రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, నిర్వహణ, విక్రయాల తీరును పర్యవేక్షించి, కేంద్రం మరింత సమర్థవంతంగా పనిచేసేలా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, సర్పంచ్ శ్రీధర్ గౌడ్, ఎంపీడీవో, ఏడీఏ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస సేవలు అభినందనీయం

- వితంతులను చిన్నచూపు చూడకూడదు
- మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి



**మరిపెడ,జూన్23(ప్రజాజ్యోతి):** సమాజంలో వితంతులను చిన్నచూపు చూడకుండా వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించి,సమాన హక్కులు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వితంతు దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ భర్తను కోల్పోయిన మహిళలను సమాజం చిన్నచూపు చూడడం బాధాకరమని అన్నారు. వితంతులు కూడా ఇతర మహిళల మాదిరిగానే గౌరవం,గుర్తింపు, అవకాశాలు పొందే హక్కు కలిగి ఉన్నారని పేర్కొన్నారు.వారి పట్ల వివక్ష చూపకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఆడపిల్లలకు చిన్ననాటి నుంచే పూలు, బొట్టు, గాజులు అలంకరించడం ఆనవాయితీగా ఉంటుందని,అయితే భర్త మరణించిన తర్వాత వాటిని తొలగించే ఆచారాలను సమాజం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళ వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇటువంటి సంప్రదాయాలకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు.స్త్రీ శక్తి స్వరూపిణి అని, కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.వితంతుల సమస్యలపై అవగాహన కల్పిస్తూ, వారి హక్కుల పరిరక్షణ కోసం బాల వికాస సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆమె అన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి,సమాజంలో సమాన స్థానం కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో బాల వికాస సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర, సహ కోఆర్డినేటర్లు జజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత,గ్రూప్ లీడర్లు శాంతమ్మ,ఉషా,సమ్మక్క,చాందిని, వివిధ మహిళా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- జీఈసీఓ గాయత్రి



**మరిపెడ,జూన్23(ప్రజాజ్యోతి)** మరిపెడమండలంలోని గుండెపూడి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్నికేజీబీవీ మహబూబాబాద్ జిల్లా జీఈసీఓ యద్దనపూడి గాయత్రి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు,వాష్‌రూమ్‌లు,పాఠశాల ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి ఉదయం ప్రార్థనలో పాల్గొని వారికి పలు సూచనలు చేశారు.ప్రభుత్వం కేజీబీవీ విద్యార్థినులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.కొత్తగా చేరిన విద్యార్థినులకు చెలిమి కార్యక్రమాలతో పాటు ఐఎఫ్‌బీ ద్వారా ప్రత్యక్ష బోధన, ఖాన్ అకాడమీ ద్వారా డిజిటల్ విద్య, సైన్స్ ల్యాబ్,గ్రంథాలయం,క్రీడా సౌకర్యాలు వంటి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. వీటిని సమర్థంగా వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని,దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మహిళలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం,పాలు,గుడ్లు, మాంసాహారం, పండ్లు, ఉదయం అల్పాహారం,సాయంత్రం స్నాక్స్‌ను తప్పకుండా తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థినులకు సూచించారు.అనంతరం సీఆర్టీలతో సమావేశమై వార్షిక,యూనిట్, తరగతి టైమ్‌టేబుళ్లు,పీరియడ్ ప్లాన్లు సిద్ధం చేసుకుని బోధనను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని,అడ్మిషన్లు పూర్తయ్యే వెంటనే విద్యార్థుల వివరాలను ఎఫ్‌ఆర్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు.కేజీబీవీలు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు కావడంతో ఉపాధ్యాయులందరూ ఇంగ్లీష్‌లోనే బోధన కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో చాందిని, సీఆర్టీలు పాల్గొన్నారు.

## గిరిపురంలో విత్తన మేళా విక్రయ కేంద్రం ప్రారంభం



**మరిపెడ,జూన్23(ప్రజాజ్యోతి):** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మరిపెడ మండలం గిరిపురం గ్రామ రైతు వేదిక వద్ద మంగళవారం నిర్వహించిన విత్తన మేళా విక్రయ కేంద్రాన్ని మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రైతులు ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి సాగులో వినియోగించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సలహాలను పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని,ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న పథకాలు,సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీదేవి,ఏఓ వీరాసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, గిరిపురం సర్పంచ్ నీలా సైదులు,ఫర్టిలైజర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కాలం శ్రీనివాస రెడ్డి, సురేందర్,ఉప్పల కృష్ణమూర్తి, హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల గెస్ట్ టీచర్ పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్

**పెద్దవంగర జూన్ 23 ప్రజా జ్యోతి :** మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ పోస్టుల కోసం అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటని, జూవాలజీ, ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులు ఖాళీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోస్టుల కోసం ఎంపికైన వారు ప్రస్తుత విద్యా సంవత్సరానికి 2026-27 కు మాత్రమే పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్, బీఈడీ, టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు చిన్నవంగర కేజీబీవీ లో ఈనెల 27, సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

## నారాయణపురం గ్రామ భూ సమస్యను త్వరగా పరిష్కరించాలి..

గ్రామ రైతులకు తక్షణమే పట్టాదార్ పాస్ పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలి..

ఈ కేవైసీ ప్రక్రియను స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్..



**కేసముద్రం,జూన్ 23 (ప్రజాజ్యోతి):** నారాయణపురం గ్రామ రైతులకు తక్షణమే పట్టాదార్ పాస్ పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. మంగళవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నారాయణపురం భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన ఈ కేవైసీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. అనంతరం నారాయణపురం రెవిన్యూ గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల జారీ పై సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ కొన్ని భూముల విషయంలో తండ్రి పేరు పట్టాదారుగా నమోదు చేయబడి ఉండగా కుమారుడు వాస్తవ అనుభవదారుగా సాగుదారుగా ఉన్నట్లు గుర్తించబడిందని ఇటువంటి సందర్భాలలో కుమారుడి పేరు మీదనే పట్టాలు జారీ చేయాలని, ప్రస్తుతం సాగు చేస్తున్న అర్హులైన వ్యక్తుల పేరు మీద పాస్ పుస్తకాలు జారీ చేయుటకు చర్యలు చేపట్టాలని, మరణించిన వ్యక్తి పేరు మీద కాకుండా సంబంధిత చట్టబద్ధ వారసులకు హక్కు కలిగిన వ్యక్తుల పేరు మీద నమోదు చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం వీలైనంత త్వరగా పట్టాదార్ పాస్ పుస్తకాలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పనిలో అలసత్వం వహిస్తే సహించేది లేదని తక్షణమే నారాయణపురం గ్రామ భూ సమస్యను పరిష్కరించాలని ఇలాంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ వివేక్, డిప్యూటీ తాసిల్దార్ ఎర్రయ్య, ఎంపిడిఓ క్రాంతి,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఘన నివాళి



**కొత్తగూడ, జూన్ 23 ప్రజాజ్యోతి** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తగూడా మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ, భారతీయ రాజకీయ చరిత్రలో ముఖర్జీ ఒక ధ్రువతార అని కొనియాడారు. 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి, దేశంలో కాంగ్రెసేతర ప్రత్యామ్నాయ రాజకీయ శక్తికి పునాదులు వేశారని, "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు చెల్లవు" అని నినదించి జమ్మూ కశ్మీర్ ప్రత్యేక హోదాను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. కశ్మీర్ పర్యటనలో భాగంగా అరెస్ట్ అయ్యి, 1953 జూన్ 23న అనుమానాస్పద స్థితిలో మరణించిన ఆయన త్యాగం చిరస్మరణీయమని, దేశ అఖండత కోసం ఆయన చేసిన పోరాటాన్ని గౌరవిస్తూ ప్రతి ఏటా ఈ రోజును 'బలిదాన్ దివస్'గా జరుపుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు కేవలం 33 ఏళ్ల వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టి, విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప విద్యావేత్త ఆయన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, జిల్లా కార్యదర్శి తోటకూరి మధు, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు గంగాపురం బిక్షపతి, పిన్నింటి రవీందర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఘన నివాళులు"



**కేసముద్రం, 23 జూన్(ప్రజాజ్యోతి):** మహోన్నత దేశభక్తులు, జనసంఘ్ స్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ (వర్ధంతి) సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్ వద్ద భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఉప్పునుతల రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ఐక్యత, అఖండత కోసం ఆయన చేసిన త్యాగాలను మరియు దేశానికి ఆయన అందించిన సేవలను నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి, మంగిశెట్టి నాగయ్య, ముదిరెడ్డి మురళి, పోలేపల్లి సంపత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పరకాల మురళి, బానోత్ రాము, బానోత్ సంపత్, వల్లందాస్ నగేష్, దేశబోయిన కుమార్, గుగులోత్ శ్రీనాథ్, కొండ్రెడ్డి వీరారెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, బిఎల్ఏ-2 లు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాభివృద్ధికి వార్డు సభ్యులు సమర్థంగా పనిచేయాలి


- ఓరియంటేషన్ శిక్షణలో ప్రజాప్రతినిధులు,అధికారులు



**మరిపెడ,జూన్23(ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని,గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ నిబంధనలు, విధివిధానాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచించారు. మంగళవారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామపంచాయతీలోని రైతు వేదికలో రెండో రోజు నిర్వహించిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో ఎంపీవో సోమ్లాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీల నిర్వహణ,వార్డు సభ్యుల బాధ్యతలు, గ్రామసభల నిర్వహణ ,పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల అమలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ వినియోగం తదితర అంశాలపై ట్రైనర్లు రామోజీ, దేవయ్య ,ప్రణయ్,వెంకన్న సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అరుణ్ జ్యోతి,ఉమేష్, రాజేంద్రప్రసాద్, ఆపరేటర్లు ఉమా, ఉమేష్‌తో పాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ ద్వారా స్థానిక సంస్థల పాలనపై మరింత అవగాహన పెంపొందించుకొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రమేష్ నాయక్ ఎన్నిక...

శాలువతో సన్మానించిన మాజీ ఎమ్మెల్యే..



**కురవి,జూన్,23,(ప్రజా జ్యోతి)**, కురవి మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన మాలోత్ రమేష్ (ఎలుక చెట్ల తండా గ్రామపంచాయతీ సర్పంచ్) ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ శాలువతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు తోట లాలయ్య,రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు ముండ్ల రమేష్,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,సర్పంచ్ లు బాదావత్ వీరన్న,ధారావత్ సంకు,బానోత్ మల్చుర్,బానోత్ వినోద్,బాదావత్ వెంకన్న,బానోత్ రాందాస్,లునావత్ శంకర్,నరేష్,నాయకులు భూక్యా రాజు,భూక్యా మల్చుర్,ధారావత్ రాధాక్రిష్ణ తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి..

నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి ఆక్ట్ కేసులు పెట్టాలి...

ప్రతి రైతుకు యూరియా అందుబాటులో ఉంచాలి..

యూరియా యాప్ ను రద్దు చేయాలి..



**కురవి,జూన్,23,(ప్రజా జ్యోతి),** కొరివి మండలం రైతు సంఘం ఆధ్వర్యంలో కొరివి మండల డిప్యూటీ తాసిల్దార్ రామచందర్ కి వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ...సాగు భూమి కలిగిన రైతుకు యూరియా సరఫరా చేయాలి పెండింగ్లో ఉన్న రైతు భరోసా నిధులు విడుదల చేయాలి నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయాలి నకిలీ విత్తనాలు నమ్మిన వ్యాపారస్తులపై పిడి యాక్ట్ కేసులు పెట్టాలి. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి. మొక్కజొన్నలను మార్కు ఫీడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్క జొన్న డబ్బులను వెంటనే రైతుల ఖాతాలోకి జమ చేయాలి.వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న రైతులకు కల్తీ విత్తనాలు పురుగుమందులు అమ్మకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలి నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుదలకు అవకాశం ఉంటుంది.కల్తీ నాసిరక విత్తనాలు అమ్మే వారిపై తగిన చర్యలు తీసుకోవాలి రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి చెరువు కాలువల ద్వారా మరమ్మతులు లేక చివరి భూములకు సాగునీరు ప్రవహించే అవకాశం లేకుండా పోయింది చెరువు కాలువల వెంట ఉన్న చెట్లను శుభ్రం చేయాలి.చెరువు కాలువలలో పేరుకుపోయిన పూడికను తీసి చివరి వరకు నీరు అందించాలి.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బత్తిని వీరభద్రం,కట్ల కృష్ణయ్య.బాలాజీ వెంకన్న లక్ష్మణ్,కృష్ణమూర్తి, సతీష్,వీరన్న ,చంద్రు, తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదికల్లో ప్రారంభమైన విత్తన మేళా.



**బయ్యారం,జూన్ 23. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రైతువేదికలలో వానాకాలం సాగుకు అవసరమైన విత్తనాల విక్రయాల కోసం మండల వ్యవసాయ అధికారి కే. రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళా కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచులు ఘనంగా ప్రారంభించారు.బయ్యారం రైతువేదికలో నిర్వహించిన విత్తన మేళాను బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్,జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి ప్రారంభించి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. రామచంద్రాపురం రైతువేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను రామచంద్రాపురం సర్పంచ్ గుగులోత్ వనిత మంగీలాల్,కొత్తపేట రైతువేదికలో నిర్వహించిన విత్తన మేళాను సింగారం సర్పంచ్ సపావత్ సరస్వతి రాందాస్ ప్రారంభించి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. రైతువేదికలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా విత్తన విక్రయదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయిస్తున్నారు.పలువురు రైతులు విత్తనాలను కొనుగోలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విత్తన మేళా ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని ఏఓ రాజు రైతులను కోరారు.మండలంలోని అన్ని రైతువేదికలలో నిర్వహించిన విత్తన మేళాలకు పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.రైతులకు అవసరమైన సూచనలు,సలహాలు అందిస్తూ విత్తనాల ఎంపికపై అవగాహన కల్పించారు.

## బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రవేశాల కోసం అధ్యాపకుల విస్తృత ప్రచారం.

-కాలేజీలో చేరిన విద్యార్థినిలకు ఉచిత హాస్టల్ సౌకర్యం .

**బయ్యారం జూన్ 23 ప్రజా జ్యోతి** బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు,విద్యా సంవత్సరంలో ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు గ్రామాల్లో విస్తృత




ప్రచారం నిర్వహిస్తున్నారు.పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని,వారి ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.కాలేజీలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థినిలకు ఉచిత హాస్టల్,భోజన,వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలు,పాఠ్యపుస్తకాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, ఇతర సౌకర్యాల గురించి వివరించారు.ఈ ప్రచారం ద్వారా ఇప్పటివరకు సుమారు 35 మంది విద్యార్థులు కళాశాలలో ప్రవేశాలు పొందినట్లు ప్రిన్సిపాల్ రాజమణి తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన బాలికలకు పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహంలో ఉచిత హాస్టల్ సదుపాయాన్ని వినియోగించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రిన్సిపాల్ విద్యార్థినిలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్, భాస్కర్,బాబులాల్,రాజు, అడ్మిషన్ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు.

## రైతులు పంట డిమాండ్ ఉన్న విత్తనాలు కొనుగోలు చేయండి...

ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి..



**కురవి,జూన్,23,(ప్రజా జ్యోతి),**నాణ్యమైన,పంట డిమాండ్ గల విత్తనాలను మాత్రమే రైతన్నలు కొనుగోలు చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కొరివి మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళా ను ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు ప్రారంభించి విత్తన డీలర్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతుల ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమం తో నాణ్యమైన విత్తనాలు వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేయడం వలన రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా, ప్రభుత్వం సూచించిన విత్తనాలనే ఉపయోగించడంతో బోనస్ పొందడమే కాకుండా పంట అమ్ముకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉంటుందని,ఇది రైతులకు ఎంతో ఉపయోగపడేటువంటి కార్యక్రమము అని,యూరియా వాడకాన్ని తక్కువ చేసి నానో యూరియా నానో డిఏపీలను ఉపయోగించడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం ఉండి భూమిని సారవంతంగా ఉంచుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, ఏఈఓ రాజేశ్వరి,విత్తన డీలర్లు నల్లపు వీరన్న, నూతక్కి రఘుపతి,ఉపేందర్,దామోదర్, రైతులు బుడమ వెంకన్న,తురక రమేష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి చొరవుతో పలు రైళ్ల హాల్టింగ్..



**కేసముద్రం,మే 23 (ప్రజాజ్యోతి):** రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి చొరవుతో కేసముద్రంలో ఏడు ముఖ్య రైళ్లకు హాల్టింగ్ కల్పించారు. ఇటీవల కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కిఆయన స్వయంగా లేఖ రాసి అప్ వైపు పద్మావతి, షిర్డీ, గుంటూరు- సికింద్రాబాద్ ఇంటర్ సిటీ , మణుగూరు సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లకు నిలుపుదల కల్పించాలని కోరారు. అలాగే ఏటీఎం భోగి పొజిషన్ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరినట్లు ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అధికారులు వెంటనే స్పందించి రైళ్ల హాల్టింగ్ కొరకు కృషి చేసినట్లు పేర్కొన్నారు.

## జూన్ 29న ఏఐకేఎంఎస్ జిల్లా మహాసభలు

జయప్రదం చేయాలని మండల కార్యదర్శి గజ్జి సోమన్న పిలుపు



**కొత్తగూడ, జూన్ 23 ప్రజాజ్యోతి** ఈనెల 29న పాకాల కొత్తగూడలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి గజ్జి సోమన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ, పాలడుగు కృష్ణ స్మారక భవనం వద్ద మహాసభల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతాంగ, కార్మిక సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం ఏఐకేఎంఎస్ నిరంతరం పోరాడుతోందని గుర్తుచేశారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు.ఈ మహాసభలకు జిల్లాలోని రైతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ఏఐకేఎంఎస్ కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి ప్రభాకర్, పసునూరి రాజమల్లు, శారద తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత భవిరిశెట్టి నాగరాణి సంస్మరణ సభ

అవయవ దానాలతోనే మానవ జన్మ చరితార్థం:

సదాశయ ఫౌండేషన్ నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేత

**పెద్దవంగర జూన్ 23 ప్రజా జ్యోతి:** పెద్దవంగర మండల కేంద్రంలో నేత్రదాత భవిరిశెట్టి నాగరాణి నివాసంలో మంగళవారం వారి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో లయన్స్ క్లబ్ తొర్రూర్ 'సేవా తరుణి' సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాగరాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లయన్ డాక్టర్ నాగవాణి, మనోహర్ గార్లు మాట్లాడుతూ.. తమ బంధువులలో ఇప్పటికే చాలామంది నేత్రదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదే బాటలో భవిరిశెట్టి నాగరాణి నేత్రదానం చేయడం కుటుంబానికి, బంధుమిత్రులకు ఎంతో గర్వకారణమన్నారు. మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను, అవయవాలను, శరీరాన్ని వృధా పోనీయకుండా దానం చేయడం ద్వారా మరొకరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, తద్వారా మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గాయకులు భవిరిశెట్టి వెంకన్న.. నేత్రదాత నాగరాణి గారిని స్మరిస్తూ పాడిన పాట అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం వరంగల్ సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి వకుళాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ నేత్రదాత నాగరాణి గారికి నివాళులర్పించి, ఆమె కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.అనంతరం, సమాజానికి ఆదర్శంగా నిలిచిన నేత్రదాత భర్త భవిరిశెట్టి పనికుండలం, కుమారులు కార్తీక్, కళ్యాణ్ గార్లకు సదాశయ ఫౌండేషన్ తరపున ప్రతినిధులు జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిరిశెట్టి నాగభూషణం, చౌడవరపు రాము, కొడకండ్ల రాజు మరియు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు పాల్గొని నేత్రదాతకు అంజలి ఘటించారు



# కన్నాయిగూడెం రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా

**కన్నాయిగూడెం, జూన్ 23(ప్రజా జ్యోతి న్యూస్) :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గుర్రేవుల గ్రామ సర్పంచ్ సౌజన్య మరియు ఆత్మ జిల్లా డైరెక్టర్ తడకల మధుకర్ రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రాబోయే వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో సాగు చేయడానికి అనువైన, బోనస్‌కు అర్హత కలిగిన సన్నగింజ వరి రకాల గురించి వివరించారు. ముఖ్యంగా బీపీటీ–5204, హెచ్‌ఎంటీ సోనా, ఆర్‌ఎన్‌ఆర్–15048, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్–44 (సిద్ధి), కేఎన్‌ఎం–1638, కేఎన్‌ఎం–7715 వంటి వరి విత్తనాల ప్రత్యేకతలు, దిగుబడి సామర్థ్యం, సాగు విధానాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి మంజు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల విత్తనాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు.



# ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన కడవెండి కాంగ్రెస్ నేతలు

**దేవరుప్పుల జూన్ 23, (ప్రజాజ్యోతి):–** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు రాజకీయ అంశాలపై చర్చించారు. టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నాయకత్వంలో కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ.. కార్యకర్తలందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తామని కార్యకర్తలు అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, కార్యకర్తల మధ్య సోదరభావం, సమన్వయాన్ని పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. మాదంతా ఒకే కాంగ్రెస్ కుటుంబం అని, పార్టీ అభివృద్ధి, ప్రజాసేవే మా లక్ష్యం అని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లాపల్లి లో కార్డెన్ సర్చ్

**ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (జూన్ 23)**మండలంలోని బంగ్లాపల్లి గ్రామంలో చిట్యాల సి ఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానిత వ్యక్తులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గ్రామంలో సంచరిస్తున్న అన్ని వాహనాలను తనిఖీ చేసి, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. అవసరమైన పత్రాలు లేని వాహనదారులకు మోటారు వాహన చట్టం ప్రకారం ఈ–చలాన్లు విధించారు. శాంతి భద్రతల పరిరక్షణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 23** గణపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, గణపురం , చెల్పూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో, నాబార్డు ఆర్థిక సహకారంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై రమేష్ కళాజాత బృందం నాటకం ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ, ప్రజలు సహకార బ్యాంకు అందిస్తున్న సేవలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. శాఖ నిర్వాహకుడు అజ్మీర జ్యోతిబసు మాట్లాడుతూ, బ్యాంకు ఖాతాల ప్రాముఖ్యత, పొదుపు అలవాటు, స్థిర నిక్షేపాల ప్రయోజనాలు, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, వినియోగదారుల వివరాల ధృవీకరణ, పునః ధృవీకరణ విధానం తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాల గురించి ప్రజలకు తెలిపారు. కళాజాత బృందం ఆట, పాటలు, ఇంద్రజాల ప్రదర్శనల ద్వారా బ్యాంకు సేవలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ సహకార సంఘం కార్యదర్శి సూర రవీందర్, బ్యాంకు సిబ్బంది రంజిత్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోంది

**చెన్నారావుపేట జూన్ 23( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను సకాలంలో జమ చేయకుండా అన్నదాతలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండల యువ నాయకుడు మూడు రమేష్ నాయక్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతుబీమాతో రైతులు రాజుల్లా బతికారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఎకరాకు ?15,000 ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. వానాకాలం సాగు పనులు మొదలైనా రైతుబంధు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



# ఓటరు సేవలను మరింత సులభతరం చేసేందుకు బీఎల్‌వోల జాబితాల ప్రచురణ

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** ఓటర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ), తెలంగాణ ఆదేశాల మేరకు, జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన బిఎల్ఓ లు, బిఎల్ఓ సూపర్వైజర్ల పూర్తి వివరాలను ప్రజల వీక్షణార్థం ప్రచురించడం జరిగింది. ఈ మేరకు 098–జనగామ, 099–ఘనపూర్ స్టేషన్, 100–పాలకుర్తి శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్వైజర్ల పేర్లు, కేటాయించిన పోలింగ్ కేంద్రాలు, సంప్రదించు ఫోన్ నంబర్లతో కూడిన సమగ్ర జాబితాలను సంబంధిత ఎన్నికల నమోదు అధికారుల కార్యాలయాలు, సహాయ ఎన్నికల నమోదు అధికారుల కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలలో ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించారు. 098–జనగామ శాసనసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 278 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 278 మంది బిఎల్ఓలు, 29 మంది బిఎల్ఓ సూపర్వైజర్లు విధులు నిర్వహించనున్నారు. 099–ఘనపూర్ స్టేషన్ శాసనసభ నియోజకవర్గం పరిధిలో 291 పోలింగ్ కేంద్రాలకు 291 మంది బిఎల్ఓ లు, 29 మంది బిఎల్ఓ సూపర్వైజర్లు నియమించడం జరిగింది. 100–పాలకుర్తి శాసనసభ నియోజకవర్గం పరిధిలో 296 పోలింగ్ కేంద్రాలకు 296 మంది బిఎల్ఓ లు, 30 మంది బిఎల్ఓ సూపర్వైజర్లు సేవలందించనున్నారు. ప్రదర్శించిన వివరాలు స్పష్టంగా చదవగలిగే విధంగా ఉండటంతో పాటు, సాధారణ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచడం జరిగింది. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, సవరణలు, అభ్యంతరాల దాఖలు వంటి ఎన్నికల సంబంధిత సేవలను ప్రజలు సులభంగా పొందేందుకు ఈ చర్యలు దోహదపడతాయి. ప్రజలు తమకు సంబంధించిన బిఎల్ఓ వివరాలను పరిశీలించి, ఎన్నికల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాల సమస్యలు పరిష్కరించాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మ గాంధీ విగ్రహాలకు వినతి పత్రం అందజేసిన అంగన్వాడి టీచర్లు**

**బచ్చన్నపేట జూన్ 23( ప్రజా జ్యోతి )** అంగన్వాడీ కేంద్రాల సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మహాత్మా గాంధీ విగ్రహాలకి పూలమాలలు వేసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. గతం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ పిఎం శ్రీ మొత్తం 4.131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని,ఈ కేంద్రాలని అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలి. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మా వినతి పత్రం ద్వారా తెలియజేసిన డిమాండ్స్ ను అన్నింటినీ పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కోరిక ప్రకారం గా ప్రీ ప్రైమరీ పి యం శ్రీ కేంద్రాలను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించాలని, ప్రతి నెల ఒకటవ తేదీనే వేతనాలు ఇవ్వాలని , జీవో నెంబర్ 14 ను సవరించి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2017 వ సంవత్సరం నుండి పెండింగ్ ఉన్న టి ఏ డి ఏ లు ఇంక్రిమెంట్స్ ఇన్చార్జి అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ గ్రాడ్యుటి చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18000 వేతనం పెంచాలని పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఈరోజు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



ఇట్టి కార్యక్రమములో సిఐటియు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బైరగొని అంజుమ్,మండల అధ్యక్షురాలు గంధ మల్ల జ్యోతి, సెక్టార్ లీడర్స్ శ్యామల, విజయలక్ష్మి మరియు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలి : మండల వ్యవసాయ అధికారి కే.శ్రీనివాస్ రెడ్డి

**కొడకండ్ల, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** విత్తన మేళా ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏడునూతుల రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సర్పంచ్ ఉమారాణి విత్తన మేళాను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చే సన్నరకాల బోనస్ పొందడానికి రైతులందరూ సన్న రకం వరి వంగడాలనే సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048 తెలంగాణ సోనా, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, డబ్ల్యూజీఎల్ 44, జైశ్రీరామ్, హెచ్.ఎమ్.టి సోనా వంటి సన్న రకాలను ఈ వానాకాలం సీజన్‌లో సాగు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని కోరారు. అనంతరం వ్యవసాయ రంగంలో వస్తున్న సరికొత్త సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించారు. సంప్రదాయ ఎరువుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి ఖర్చు ఆదా చేసే నానో యూరియా, నానో డీఏపీ ల ప్రయోజనాలను వివరించారు. ఇవి పంటకు వేగంగా పోషకాలను అందించి, భూసారాన్ని కాపాడటమే కాకుండా దిగుబడిని పెంచుతాయని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఏఈఓలు సరిత కుమారి, ప్రియాంక, ఏడునూతుల మాక్స్ రైతు సేవ కేంద్రము నిర్వాహకులు కృష్ణ వేణి, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్సై ప్రశాంత్ బాబును సన్మానించిన లంబాడి జేపీసీ నాయకులు.

**బయ్యారం,,జూన్ 23. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం పోలిస్టేషన్ లో ఎస్సైగా ప్రశాంత్ బాబు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ లంబాడి జేఏసీ నాయకులు మర్యాద పూర్వకంగా ఎస్సై కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్,జరుపుల శ్రీను నాయక్,సర్పంచ్ అజ్మీరా దేవోజీ నాయక్,జాటోత్ రవి,అజ్మీరా శ్రీకాంత్,గుగులోత్ నరేష్, భూక్యా చిరంజీవి,భూక్యా లక్ష్మాన్,భూక్యా నాగ,అజ్మీరా అరుణ్ తదితరులు కలిశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో గిరిజనులు,గిరిజనేతరులు కలిసిమెలిసి ఉండాలని,శాంతిభద్రతలకు అందరు సహకరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని,ఎవరైనా అనుమానస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు.



# ఇనుగుర్తిలో ఘనంగా టిఎంజెయు 3వ వార్షికోత్సవం..

... మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

... జిల్లా అధ్యక్షుడిగా బేతమల్ల సహాదేవ్,

ప్రధాన కార్యదర్శిగా దార్ల బాస్కర్.

... జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుతాం...నూతన కార్యవర్గం.

**కురవి,జూన్,23,(ప్రజాజ్యోతి),** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ (టిఎంజెయు) 3వ వార్షికోత్సవ సభ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశం అనంతరం అసోసియేషన్ రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాస్, బొడ్డు అశోక్ ల నాయకత్వంలో జిల్లా సంఘం నాయకులు,సభ్యులు సంయుక్తంగా సమావేశమై జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా బేతమల్ల సహాదేవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దార్ల బాస్కర్ (ఇనుగుర్తి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర నాయకత్వం అధికారికంగా ప్రకటించింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎన్నిక మినహా పూర్తి ఎన్నిక త్వరలో ప్రకటిస్తామని రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ.. సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అందరం సంఘటితంగా,ఐక్యంగా పోరాటం చేస్తామని,అసోసియేషన్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంఘంలో ఏ ఒక్క సభ్యునికి సమస్య వచ్చినా,దానిని తమ సొంత సమస్యగా భావించి, రాష్ట్ర నాయకుల సలహాల మేరకు పరిష్కారానికి శ్రమిస్తామని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో ఈ భారీ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా సంఘం నాయకులకు, సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# టేకుమట్ల కేజీబీవీ పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు

**టేకుమట్ల జూన్ 23 ప్రజాజ్యోతి** న్యూస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని (జూన్26)పురస్కరించుకొని విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో టేకుమట్ల సబ్ ఇన్స్పెక్టర్(ఎస్ఐ) అమూల్య ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులనుఉద్దేశించి ప్రసంగించారు. ఎస్ఐ అమూల్య మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల(డ్రగ్స్, గంజాయి)పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి వ్యసనాలకులోనుకాకుండా క్రమశిక్షణతో కూడిన ఉన్నతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. శారీరక దృఢత్వం – విద్యా ప్రాధాన్యత విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, డ్రగ్స్ వంటి మహమ్మారులకు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామాలకు ప్రాధాన్యతఇవ్వాలని సూచించారు. చట్టపరమైన చర్యలు హెల్ప్‌లైన్ 1908 మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు (డయల్ 100)లేదా యాంటీ–డ్రగ్స్ హెల్ప్‌లైన్ నంబర్ 1908 కు సమాచారం అందించిబాధ్యతాయుతమైనపౌరులుగా నిలవాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దొంతిని కలిసిన సర్పంచుల ఫోరమ్ కమిటీ

**చెన్నారావుపేట జూన్ 23 (ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట మండల సర్పంచుల ఫోరమ్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫోరమ్ మండల అధ్యక్షుడు భూక్య మైబు సింగ్ రాథోడ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షుడు మైబు సింగ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఆశీస్సులతో సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ నాయకులు సిద్ధన రమేష్, మొగిలి వెంకట్‌రెడ్డి, కంది శ్వేతాకృష్ణ చైతన్య రెడ్డి, అమీరొద్దీన్, మైదాం రాకేష్, కుసుమ సతీష్, పురం అనిత, కనకమల్లు, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

